


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 15, డిసెంబర్ 2025 | 16 పేజీలు



# కాంగ్రెస్ Vs కాంగ్రెస్

## తూర్పు అధికార పార్టీలోనే అంతర్గత కలహాలు

- ఆధిపత్య పోరులో నలిగి పోతున్న కార్యకర్తలు
- నువ్వేంతంటే నువ్వేంతంటున్న తాజా మాజీ అమాత్యులు
- ఒకరిది ప్రత్యక్షంగా దాడి మరొకరిది పరోక్ష దాడి
- ఇద్దరూ ఇంటి పార్టీని రోడ్డుకు ఈడుస్తున్న నేతలే
- ఆదిపత్యం కోసం కయ్యానికి దిగుతున్న ఘనులే

వరంగల్ సిటీ ప్రభాతవార్త : అంతర్ జాతీయ స్థాయిలో దేశాలకు మధ్య దేశాలకు పోటీ ఉంటుంది. జాతీయ స్థాయిలో రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య పోటీ ఉంటుంది. రాజకీయాల్లో పార్టీలకు మధ్య పార్టీలకు పోటీ ఉంటుంది. కనీసం అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్య పోటీ ఉంటుంది. వరంగల్ తూర్పులో మాత్రం అధికార పార్టీలోనే పోటా పోటీ ఏర్పడుతుంది. ఇద్దరూ రాజకీయ ఉద్దండులే నాలుగు వసంతాలు రాజకీ యంగా పూర్తి చేసుకున్న గనులే. నువ్వెంత అంటే నువ్వు ఎంత అం టూ ఇంటి పార్టీని రోడ్డుకు ఈడుస్తున్న మహా నుభావులే. రాజకీయంగా ఎవరికి ఏం నష్టం వాటిల్లినా ఆగం అయ్యేది కార్యకర్తలే.

2 లో..



2 లో..

### ఇద్దరూ ఇద్దరే..

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మంత్రిశాఖలో కొనసాగుతున్న కొండ దంపతులు, అదే పార్టీలో కొనసాగుతున్న మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యలు రాజకీయంగా నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న అనుభవజ్ఞులే అన్నది జగమెరిగిన సత్యం. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో పలుమార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన వారే. ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలో ఎదిగి కాంగ్రెస్ సొంతగూటికి చేరుకున్న నేతలే. ఏదైనా ఉంటే ఈ ఇద్దరు నేతలతోనే పార్టీకి నష్టం జరిగిందే తప్పా పార్టీ ఎప్పుడు ఈ ఇద్దరు నేతలను అక్కున చేర్చుకున్నది వాస్తవమే. అధికారం వచ్చాక ఆదిపత్యం కోసం ఇద్దరు నేతల మధ్య వైరం పార్టీతో పాటు కార్యకర్తలకు నష్టం వాటిల్లిందన్న ఆరోపణలు నిజమే. ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు అభిమానులు హెచ్చరిస్తున్నారు.

### ఇద్దరితో ఒరిగిందేంటి..

ఇద్దరు మహానేతలకు వరంగల్ తూర్పు ప్రజలు అధికారం పట్టం కడితే ప్రజలకు ఏం జరిగిందని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికీ తూర్పు ప్రజలకు నాళాలు రోడ్లు సరైన వసతులు కరువేనని చెబుతున్నారు. 60 ఏళ్ల కింద ఒకటి రెండు కళాశాలలు తప్ప యువతకు అందుబాటులో విద్యాశాఖలు ఎక్కడున్నాయో చెప్పమంటున్నారు. రోడ్లు కూడళ్ళు ఇంకను ఇరుకుగా మారాయే తప్ప అభివృద్ధి ఎక్కడో చూపమంటున్నారు. అప్పటికి ఇప్పటికి మహా నగరం ముంపులో ముందుంది తప్ప అభివృద్ధి ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు. ఎవరికి వారు వెనకేసుకోవడం తప్పా ఇంకేం చేశారని వాపోతున్నారు. వైరాలు పక్కన పెట్టి నియోజకవర్గం అభివృద్ధికి పార్టీ భవిష్యత్తుకు

2 లో..



# హస్తానికి జై కొట్టిన ఓటర్లు

- -రెండవ విడతలో కాంగ్రెస్ హస్తగతం...
- -గ్రామాల్లో ఓటెత్తిన ప్రజలు..
- -రెండవ విడతలో అత్యధిక స్థానాలు హస్తానివే..
- -పలు చోట్ల పోటాపోటీగా కాంగ్రెస్-బిఆర్ఎస్
- -పూర్తయిన రెండవ విడత..వెల్లడైన ఫలితాలు...
- -కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీస్ యంత్రాంగం
- -జిల్లా వ్యాప్తంగా 85.25% పోలింగ్ నమోదు..

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జయశంర్ భూపాలపల్లి జిల్లాలో చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, పలిమెల మండలాల్లో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7గంటలకే పోలింగ్ మొదలు కాగా..చలిని సైతం లెక్కచేయకుండా ఓటర్లు బారులు తీరారు. నిర్ణీత సమయం కంటే ముందుగానే ఓటర్లు బారులు తీరి తమ అమూల్యమైన ఓటు వేశారు. జిల్లా వ్యాప్తంగా 85శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. రెండవ విడత పంచాయతీ పోరులో జిల్లాలోని చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, పలిమెల మండలాల్లో ఎన్నికలు జరుగగా పోటెత్తిన ఓటర్లతో పోలీసు అధికార యంత్రాంగం కటుట్దఇట్టమైన ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో



2వ పేజీలో...

# ప్రశాంతంగా రెండవ విడత పోలింగ్

- 88.52శాతం పోలింగ్ నమోదు

- పోలింగ్ పరిశీలించిన అబ్జర్వర్ రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగిన పోలింగ్‌లో 88.52శాతం నమోదు అయ్యిందన్నారు.ముందుగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం పెంబర్తి, శామీర్‌పేట్, తమ్మడపల్లిలో పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల

## కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి..)

కృషి చేయాలని పార్టీ అభిమానులు కార్యకర్తలు కోరుతున్నారు.

**కార్యకర్తలేం చేశారు..**

తూర్పులో నేతలు ఎవరు నిల్చున్నా పార్టీ జెండా భుజాన వేసుకొని కార్యకర్తలు జీవితకాలం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూనే ఉన్నారు. నేతలు పార్టీలు మారితే నేతలతో పాటు కార్యకర్తలు పార్టీ జెండాలను మారుస్తూనే ఉన్నారు. ఇరువురి నేతల మధ్య స్వపక్ష ప్రతిపక్ష స్థానంలో అక్రమ కేసులు బరిస్తూనే ఉన్నారు. జీవితకాలం పార్టీ జెండా మోస్తూ నమ్ముకున్న కార్యకర్తలు ఇంకను ఆశగా ఎదురు చూస్తూనే ఉన్నారు. పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలకు చేయూత ఎక్కడ ఇస్తున్నారని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. 40 ఏళ్ల కార్యకర్తలకు సైతం ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం ఏంటని సిగ్గు పడుతున్నారు. ఇద్దరు నేతల వైరం రెంటికి చెడ్డ రేవడిలా మారిందని కార్యకర్తలు అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం చొరవ తీసుకొని నేతల వైరింగ్ కుదుర్చకపోతే పార్టీకి తీరని నష్టమేనని పార్టీ అభిమానులు మేధావులు హెచ్చరిస్తున్నారు.

## హస్తానికి జై కొట్టిన ఓటర్లు...

(మొదటి పేజీ తరువాయి..)

పాటు జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి ఎన్నికల సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఆహ్లాదకరమైన వాతావరణంలో లమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో తమదేననే ధీమాతో ఉన్న నాయకులకు సైతం చుక్కెదురైంది. భారీగా ఖర్చు చేసినా ఓటరు కనికరించకపోవడంతో ఓటమి చూడాల్సి వచ్చింది, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు తమ ప్రభావం చూపలేక చతికిలపడిపోయారు. నమ్ముకున్నా ఓటర్లు కూడా నిండా ముంచడంతో వరుపోయినట్లు భావిస్తున్నారు. పార్టీల ఇంచార్జ్‌లు సైతం సర్పంచ్ ఎన్నికల్లో విఫలం కావడంతో పార్టీ అధిష్టానానికి మోహం ఎలా చూపించాలని తర్జనభర్జన పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రెండవ విడత పంచాయతీ పోరులో పోటీపోటీగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నువ్వా..నేనా.. అన్నచందంగా పోరాడినా కానీ తుది తీర్పు మాత్రం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటర్లు పట్టం కట్టారు. జిల్లాలో మొదటి, రెండవ విడత మెజార్టీ సర్పంచ్ స్థానాలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ పోరులో కూడా విజయదుందిబి మోగానిం చనుందని విశ్లేషకులు అంచనా వేసుకుంటున్నారు.



పర్ణశాలను సందర్శించిన భద్రాచలం జడ్జి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

భద్రాచలం జ్యుడీషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ దంపతులు ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను సందర్శించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు జడ్జి శివనాయక్ దంపతులను సాదరంగా ఆహ్వానించారు అనంతరం జడ్జి దంపతులు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయం ప్రక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు సీత వాగు వద్ద ఉన్న సీతమ్మ వారి నార చీరల ప్రదేశాన్ని సందర్శించారు పర్ణశాల యొక్క ప్రాశస్త్యాన్ని ఆలయ సిబ్బంది వారికి వివరించారు

# ఖమ్మం రూరల్‌లో కాంగ్రెస్‌కు భంగపాటు

### సీపీఎం, బీఆర్ఎస్ కూటమి ప్రభంజనం



**ఖమ్మం రూరల్ డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి భంగపాటు ఎదురైంది. ఆశించిన మేరకు ఫలితాలు సాధించలేకపోయింది. ప్రతిపక్ష పార్టీలు అనూహ్యంగా మంచి ఫలితాలు సాధించి తమ సృష్టిలో స్థానాన్ని పదిలం చేసుకున్నాయి. మండలంలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో రెండు పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. వీటిలో పల్లెగూడెం, దారేడు పంచాయతీలు సీపీఐ పార్టీకి చెందిన సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మిగిలిన 19 పంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. 91.03 శాతం పోలింగ్ నమోదు అయింది. అందులో కాంగ్రెస్ పార్టీకి మొత్తం 8 పంచాయతీలలో విజయం సాధించగా, సిపిఎం పోటీ చేసిన నాలుగు స్థానాల్లో విజయ దంక మోగించారు. మరో ఐదు స్థానాల్లో గులాబీ కారు విజయ్ పదంలో దూసుకుపోయింది. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన గ్రామాలలో కస్నాంతండాలో కాంగ్రెస్ అభ్యర్థి పాపానాయక్ సీపీఐపై గెలుపొందారు. పోలిశెట్టిగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి కళ్లెం జాన్ రెడ్డి గెలుపొందారు. పోలేపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి బత్తినేని మహేష్ గెలుపొందారు. తనగంపాడులో కాంగ్రెస్ అభ్యర్థి జర్పుల అశ్వని గెలుపొందారు. మంగళగూడెంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మేకల సత్యనారాయణ విక్టరీ సాధించారు. ఆరెంపుల కాంగ్రెస్ అభ్యర్థి బండి సతీష్ గెలుపొందారు. తల్లంపాడులో కాంగ్రెస్ అభ్యర్థి కుమ్మరి అంబేద్కర్ గెలుపొందారు. అదేవిధంగా ఆరెకోడు తండాలో కాంగ్రెస్ అభ్యర్థి జి.శంకర్ గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థులు పంచాయతీలలో గోళ్ళపాడులో బీఆర్ఎస్ అభ్యర్థి గుండు శ్రావణి గెలుపొందారు. తీర్థాలలో బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా శైలజ విజయ దంక మోగించారు. చింతపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెంపుల మరియమ్మ తిరుగులేని విజయాన్ని సాధించారు. కొండాపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి పద్మ, కామంచికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బొప్పి ప్రభాకర్ విజయ్ దుందుభి మోగించారు .సీపీఎం నాలుగు స్థానాల్లో పోటీ చేసి 4 పంచాయతీల్లో భారీ మెజార్టీతో విజయ సాధించారు. అందులో పొన్నెకల్లులో సీపీఎం అభ్యర్థి కోటి శ్రీనివాస్ రావు 510 ఓట్ల మెజార్టీతో గెలిచారు.ఆరెకోడులో సీపీఎం అభ్యర్థి ఆరెంపుల రమాదేవి 93 ఓట్లతో గెలుపొందారు. కాచిరాజు గూడెంలో సీపీఎం అభ్యర్థి మలోత్ హరి 125 ఓట్లతో తిరుగులేని విషయాన్ని సొంతం చేసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎం.వెంకటాయపాలెం సీపీఎం అభ్యర్థి వేగినాటి విజయ్ కుమార్ 914 ఓట్లతో ఘన విజయం సాధించారు. సీపీఐ ఒక స్థానంలో విజయం సాధించింది. గూడూరు పాడులో పుచ్చకాయల శ్రీదేవి గెలిచారు. పడమటి తండా స్వతంత్ర అభ్యర్థి బోడ భీమా నాయక్ గెలిచారు. పోటీ చేసిన నాలుగు స్థానాల్లో విజయ దుందుభి మోగించిన సీపీఎం అభ్యర్థులను సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,పాలేరు డివిజన్ ఇన్చార్జి బండి రమేష్,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్ అభినందనలు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## ఈ నెల 16న పెన్షన్ అదాలత్

### మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**



మణుగూరు ఏరియా లో ఈ నెల 16న (మంగళవారం) త్రైపాక్షిక కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ ప్రయస్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరుల తో మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్), కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఉదయం 10.00 గంటలకు, ఎం.వి.టి.సి, ఫైలట్ కాలనీ మణుగూరు ఏరియా నందు పెన్షన్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారుఏరియాలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన మాజీ సింగరేణియులు, తాము పొందుతున్న పెన్షన్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత ధృవీకరణ పత్రాలతో ఈ నెల 16న ఉదయం 10.00 గంటలకు పై పేర్కొన్న స్థలంలో నిర్వహించబడే పెన్షన్ అదాలత్‌కు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రయాణం... నరకం...

**దుమ్ముగూడెం ప్రభాతవార్త**

భద్రాచలం.. చర్ల ప్రధాన రహదారిపై ప్రయాణం నరకయాతనగా మారింది గతంలో ఎప్పుడూ చూడని విధంగా రహదారి మొత్తం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ ప్రధాని రహదారిపై ప్రయాణించే వాహనదారులు నానాయాతన పడుతున్నారు రహదారి మరమ్మత్తులు నిర్మాణం కోసం అనేక పార్టీలు సంఘాలు ప్రజలు ఆందోళనలు పోరాటాలు చేసిన పిదప తెలంగాణ భూగర్భ శాఖ అధికారులు రహదారిపై గోతులు పూడ్చేందుకు నామమాత్రపు నిధులతో పనులు చేపట్టారు అట్టి పనులు నాసిరకంగా చేయడంతో మరల గోతులు ఏర్పడ్డాయి కేవలం వెట్ మిక్స్ పరిచి రోలింగ్ చేయకుండా వదిలి వేయడంతో మరల గోతులు యధాస్థితికి చేరుకున్నాయి వెట్ మిక్స్ వేసిన చాలా రోజుల తర్వాత తారుతో ప్యాచ్ వర్కు చేయడం మొదలుపెట్టడంతో అట్టి తారు కూడా వాహనాల రాకపోకలకు లేచిపోయి దుమ్ము ధూళితో ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి ప్రధాన రహదారి పై వెళ్లాలంటేనే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఇసుక లారీలు అధికంగా తిరగడంతో రహదారిపై దుమ్ము, ధూళితో లేచి ప్రజల ఆరోగ్యం పెనుముప్పుగా మారింది ములకపాడు లక్ష్మీనగరం గ్రామాల మధ్య రహదారిపై ప్రయాణం భయాందోళనకు గురిచేస్తుంది

**స్వచ్ఛందంగా రోడ్డుపై నీళ్లు చల్లుకుంటున్న ప్రజలు..**

రహదారి మరమ్మత్తులు పేరుతో గోతులు ఏర్పడిన చోట వెట్ మిక్స్‌తో మరమ్మత్తులు చేసిన భూగర్భ శాఖ అధికారులు దానిపై తారు వేయకపోవడంతో దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి లక్ష్మీనగరం వరకు ప్రధాన రహదారి పై దుమ్ము దూళితో నిండిపోయి రోడ్డు ఇరువైపులా ఉన్న ఇళ్లల్లోకి భారీగా దుమ్ము చేరుతుంది దీంతో చేసేదేమీ లేక స్వచ్ఛందంగా ప్రజలు తమ ఇంటి ముందు దుమ్ము ధూళి పైకి రాకుండా ప్రధాన రహదారిపై నీళ్లు చల్లుతున్నారు

# సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**



సమస్యాత్మక గ్రామాలలో పోలింగ్ సరళి, బందోబస్త్ ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు పరిశీలించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ రెండో దశ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన గంధసిరి, చేగొమ్మ, చెరువుమాదారం, తల్లంపాడు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించి ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# కామేపల్లి మండలంలో పంచాయతీ ఎన్నికల్లో హస్తం దే హవా

### 24 పంచాయతీలో కాంగ్రెస్ 16

### బిఆర్ఎస్ 6, సిపిఐ 1, టిడిపి 1 విజయం

కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:






కామేపల్లి మండలంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. మండలంలో మొత్తం 24 గ్రామ్ పంచాయ తీలు ఉండగా వాటిలో 5 పంచాయతీల ను కాంగ్రెస్ ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఊటుకూరు పంచాయతీని కాంగ్రెస్ మద్దతుతో సిపిఐ పార్టీ గెలుచుకుంది. రెండో విడత జరిగిన ఆదివారం జరిగిన పోలింగ్ లో 18 పంచాయతీలలో ఎన్నిక లు జరగగా 11 పంచాయతీలను కాంగ్రెస్, 6 పంచాయతీలను బిఆర్ఎస్, కామేపల్లి పంచాయతీని బిఆర్ఎస్, బీజేపి, జనసే న పార్టీల మద్దతు టిడిపి విజయం సా ధించింది. ఎన్నికల ఫలితాలలో అధికార పార్టీ ప్రథమ వరసలో నిలవగా ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ ద్వితీయ స్థానంలో నిలిచింది. టిడిపి, సిపిఐ పార్టీలు ఒక్కొక్క స్థానంలో విజయం సాధించడం జరిగిం ది. మండలంలో గెలుపొందిన సర్పంచుల వివరములు ఇలా ఉన్నాయి. 1. కొత్త లింగాలలో ఇట్టా శ్రీనివాసరావు ( కాంగ్రెస్) 2. తాళ్ల గూడెంలో లకావత్ సునీత (కాంగ్రెస్) 3.రామకృష్ణాపురంలో అజ్మీర ద్వాలీ ( కాంగ్రెస్) 4. పండితాపురంలో ధరావత్ అనురాధ ( కాంగ్రెస్) 5.పింజరమడుగులో గుగులోత్ బాషా ( కాంగ్రెస్) 6.నెమలిపురిలో భూక్య బలరాం ( కాంగ్రెస్) 7. సాతానిగూడెంలో భూక్య రెడ్యా ( కాంగ్రెస్) 8.గోవింద్రాలలో బానోతు కమల దేవ య్య( కాంగ్రెస్) 9.టేకుల తండాలో జరపల రెడ్డి ( కాంగ్రెస్) 10.పొన్నెకల్లు లో గుగులోతు భూమిక ( కాంగ్రెస్) 11.రుక్కి తండాలో గుగులోతు రమాదేవి ( కాంగ్రెస్) 12.కామేపల్లి లో అజ్మీర బుల్లి ( టిడిపి) 13.ముచ్చర్ల లో జాటోత్ జాయ్ లూసి బిఆర్ఎస్ ) 14.గరిడేపల్లి లో ధరావత్ కంసలి (బిఆర్ ఎస్ ) 15.బాసిత్ నగర్ లో బదావత్ సాజి (బిఆర్ఎస్ ) 16.జాస్తిపల్లిలో ధరావత్ నాగమణి బిఆర్ ఎస్ ) 17.బర్లగూడెంలో మాలోత్ కిషన్ నాయక్ (బిఆర్ఎస్ ) 18.మద్దులపల్లి లో పడిగ నాగమణి (బిఆర్ఎస్ ).















# ఆటలు ఆడేదెలా? -మొక్కలు నిరుపయోగంగా క్రీడప్రాంగణాలు

### విరిగిన పోల్స్ -పెరిగిన పిచ్చి మొక్కలు

### పట్టించుకోని పాలకులు అధికారులు

వైరా రూరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలోని యువకులు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రూ లక్షలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది అవి ప్రస్తుతం ఎందుకు పనికి రాకుండా నిరుపయోగంగా మారాయి. పిచ్చి చెట్లు పెరిగి బోర్డులు కూడా కూలిపోవడంతో పలు గ్రామాల ప్రజలు పెద్ద దెబ్బలు వేయడం వేస్ట్ సామాగ్రి వంటివి వేస్తున్నారు. ప్రస్తుతం వాటిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు ప్రభుత్వం కొలువులు సాధించాలని కోరిక ఉన్న యువకులు రోడ్లపైనే వ్యాయామాలు చేయాల్సిన పరిస్థితి దాపరించింది పట్టించుకోని పాలకులు అధికారులు అసలే అంతంత మాత్రమే ఉన్న క్రీడ ప్రాంగణాలను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకోని వినియోగంలోకి తీసుకొస్తుందనుకుంటే అది కూడా చేతులెత్తేసింది దీంతో ఆ ప్రాంగణాల్లో పిచ్చి చెట్లు మొలిచి అడవులను తలపిస్తుంటే క్రీడల కోసం ఏర్పాటుచేసిన పోల్స్ విరిగి తుప్పు పట్టి పోతున్నాయి పలుచోట్ల క్రీడా ప్రాంగణం అనే బోర్డు కూడా అగపడని దుస్థితి ఏర్పడింది ఇకనైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోని క్రీడా ప్రాంగణాలపై దృష్టి సారించి ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామీణ యువకులు ప్రజలు కోరుతున్నారు. మండలంలో ఇలా వైరా మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీ లు ఉండగా మరో మూడు శివారు గ్రామాలు ఉన్నాయి ఇందులో ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో అష్టగుర్తి దాచాపురం గరికపాడు గొల్లపూడి ఖానాపురం కొండకుడిమ స్నానాల లక్ష్మీపురం రెబ్బవరం వల్లాపురం విప్పలమడక గ్రామాల్లో క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయగా పంచాయతీ నిధులనుంచి గన్నవరం లింగన్నపాలెం కేజీ సిరిపురం తాటిపూడి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు మిగిలిన ఎనిమిది గ్రామపంచాయతీలో అసలు క్రీడా ప్రాంగణాలను ప్రారంభించలేదు ప్రస్తుతం ఆ క్రీడా ప్రాంగణాలు దేనికి పనికి రాకుండా నిరుపయోగంగా మారాయి ప్రజాధనం దుర్వినియోగం మండలంలోని 10 గ్రామపంచాయతీల్లో కూలీల ఖర్చుతో కలిసి సుమారు రూ 2.81 .386 లక్షల అంచనా వ్యయంతో క్రీడా ప్రాంగణాలు ప్రారంభించారు అలాగే పంచాయతీ నిధులతో ఏర్పాటుచేసిన నాలుగు పంచాయతీల్లో సుమారు రూ.1.70.000 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేశారు. మొత్తం 14 గ్రామపంచాయతీల్లో 4.78.980.04 నిధులతో గ్రామీణ ప్రాంతాల యువకులు సౌకర్యార్థం వ్యాయామం చేసుకునేందుకు ప్రత్యేక పోల్స్ అలాగే వాలీబాల్ కోకో ఆడేందుకు ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేశారు ప్రస్తుతం అవి పనికిరాకుండా పోవడంతో గత ప్రభుత్వం లక్ష్యం నీరుగారడమే కాకుండా ప్రజాధనం దుర్వినియోగం అయినట్టుంది.




# సోమరాజు గూడా సోమేశ్వర శివాలయానికి రథం విరాళం

మర్రిగూడ/గట్టుప్పల్ డిసెంబర్ 14 ప్రభాతవా

అంతంపేట సోమరాజు గూడా గ్రామంలోని ప్రాచీన సోమేశ్వర శివాలయానికి రథం విరాళంగా అందజేయడానికి గార్లపాటి రాములమ్మ - నరసింహారెడ్డిల కుమారుడు గార్లపాటి కృష్ణారెడ్డి ముందుకు రావడం అభినందనీయం. ఆయన ఆర్థిక సహకారంతో దేవాలయానికి రథం చేయించటం జరుగుతోంది. దేవాలయ కమిటీతో పాటు అంతంపేట సోమరాజు గూడా గ్రామ ప్రజలు అందరి తరఫున కృష్ణారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

# నేరాలు-దారుణాలు

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్ యువతి మృతి - ఐదుగురికి గాయాలు

మధిర డిసెంబర్ 14 ప్రభాతవార్త



ప్రయాణికులతో వస్తున్న ఆటోను ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఒక యువతి మృతి చెందగా ఐదుగురికి గాయాలయ్యాయి. ఆదివారం రాత్రి మండల పరిధిలోని ఖాజీపురం గ్రామ సమీపంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణాజిల్లా చెవిటికల్లు గ్రామానికి చెందిన కుటుంబం టాటా మ్యాజిక్ ఆటోలో ఎన్టీఆర్ జిల్లాలోని ఊటుకూరు గ్రామానికి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చి తిరిగి వెళుతున్న సందర్భంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో షేక్ ఆయేషా (17) యువతి తీవ్ర గాయాల పాలు కాగా ఆమెను హుటాహుటిన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి చేరుకున్న క్రమంలోనే యువతీ మృతి చెందినట్లు తెలిసింది. ఆటోలో ప్రయాణిస్తున్న మరో అయిదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సంఘటనను పరిశీలిస్తే భయానకంగా ఉండడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారితో పాటు ట్రాక్టర్ డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో మృతి చెంది ఉంటారు అన్న రీతిలో రెండు వాహనాలు నుజ్జునుజు కావడం జరిగింది. ఆయేషా మినహా మిగిలిన వారికి స్వల్ప గాయాలే కావడం తో వారికి చికిత్స అందించారు. శుభకార్యానికి పోయి తిరుగు ప్రయాణం లో జరిగిన ఈ ప్రమాదంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ప్రమాదానికి గురైన వారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు కావడం వీరు సరిహద్దు రాష్ట్రం తెలంగాణ పరిధిలోని మధిర మీదుగా వేడుక జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోని ఊటుకూరుకు వెళ్లడం ఇక్కడ గమనించాల్సిన విషయం. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే మధిర రూరల్ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# సరిపడ యూరియా సరఫరా చేయాలి

నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

యాసంగి సీజన్ కు సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. పొలాలు దున్ని కరిగట్లు చేస్తున్నారు. నాట్లు వేసేందుకు నారుమల్లు పోశారు. విత్తనాలను సిద్ధం చేసుకున్నారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కూలీల కొరత కారణంగా విత్తనాలను వేద జల్లుతున్నారు. శ్రీ వరి సాగుకు ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ పనులు వేగవంతం చేశారు. వచ్చే ఫిబ్రవరి మాసం నుండి యూరియా రైతులకు ఎక్కువ మొత్తంలో అవసరం ఉండనున్నందున ఇప్పటినుంచే కొరత లేకుండా సరిపడ యూరియా అందించాలని రైతులకు కోరుతున్నారు. వానాకాలం సీజన్లో యూరియా కొరతతో నానా అవస్థలు పడ్డారు. తెల్లవారుజామున ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ముందు క్యూలో గంటల తరబడి నిలబడి ఒక యూరియా కట్ట తీసుకొని ఇంటి ముఖం పట్టారు. ఇక యాసంగి సీజన్ లో కూడా ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ప్రభుత్వము ముందస్తు చర్యలను తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. యూరియా కొరతతో నష్టాలు జరిగే ప్రమాదం ఉన్నందున జాగ్రత్త పడాలంటున్నారు.

# ధనుర్మాస వేడుకలు

నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

:మండలంలోని పలు దేవాలయాలలో ఈనెల 16 నుంచి వచ్చే నెల 16 వరకు ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయాలలో ధనుర్మాస వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రతిరోజు సుప్రభాతము, ప్రాత కాలార్చన, విష్ణు సహస్రనామార్చన, గోదాష్టోత్తరము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతిరోజు తిరుప్పావై చదవనున్నారు.




# చిదినేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వండి

-సర్పంచ్ అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి

-ప్రచారంలో ముందున్న కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి

-గ్రామంలో అడుగడుగునా ఓటర్ల నీరాజనాలు..

-ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 3వ విడత ఎన్నికలు 17వ తేదీన జరుగనున్నాయి. కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామ పంచాయతీని అన్ని హంగులలో అభివృద్ధి చేయడానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన తనను అభివృద్ధి చేయడానికి తనకు అవకాశం



ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బాల్నే జగదీశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈమేరకు ఆదివారం చిదినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు, మూడు రోజుల నుండి జోరు ప్రచారాన్ని నిర్వహించారు. జగదీశ్వర్ రెడ్డి చేపట్టిన ప్రచారానికి ఓటర్లు అడుగడుగునా హారతులతో నీరాజనాలు పలికారు. కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. అంకితభావంతో గ్రామాభివృద్ధిని కాంక్షించి, ప్రజా సమస్యలను తమ సమస్యలుగా తీసుకొని పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈమేరకు నాయకులతో పాటు స్థానిక ఓటర్లు మద్దతు ప్రకటించారు. గ్రామంలో పేరుకుపోయిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వస్తున్న తనను ఆదరించి, ఆశీర్వదించి సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మరాదని తెలిపారు. ఈనెల 17న జరిగే గ్రామ పంచాయతీ 3వ విడత ఎన్నికల్లో తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతా

-ప్రతాపగిరి సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వర్ రావు

-ప్రతాపగిరిలో పూర వెంకటేశ్వర్ రావు ముమ్మర ప్రచారం

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పూర వెంకటేశ్వర్ రావు దూసుకుపోతున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి తమ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి దిశగా గ్రామాన్ని పయణించుటకు కృషి చేస్తామని వాగ్దానం చేస్తున్నారు. తనకు కేటాయించిన 'కత్తెర' గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటరులను వేడుకున్నారు. అధికారం ఉన్నా, లేకున్నా మీతోనే నేనున్నా అని సర్పంచ్ అభ్యర్థి పూర వెంకటేశ్వర్ రావు కోరారు. సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు కృషి చేస్తానని పూర వెంకటేశ్వర్ రావు హామీ ఇస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం ఆశీర్వదించి మెజార్టీతో గెలిపించండి

-గుమ్మళ్లపల్లి సర్పంచ్ అభ్యర్థి కొండేటి బాలయ్య

-గడపగడపనా ఇంటింటా జోరుగా ప్రచారం

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

అభివృద్ధి కోసం ఆశీర్వదివి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొండేటి బాలయ్య విజ్ఞప్తి చేశారు. తనకు కేటాయించిన 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేయడానికి తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఇంటింటా ప్రచారానికి వెళ్లిన కొండేటి బాలయ్యకు మహిళలు మంగళ హారతులతో గెలుపొందాలని దీవెనలిస్తూ అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. గ్రామ అభివృద్ధి ప్రజా సేవ కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రజాసేవలో పునరంకితం అవుదామని పునరుద్ఘాటించారు. ప్రజాసేవ చేయడానికి తమకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంకణాల లత-బక్కిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

-కాటారం గ్రామ అభివృద్ధికై పాటుపడాలి..

-ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

-కాటారంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఐత, బట్టు

-కాటారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి జాడీ మహేశ్వరి-రమేష్

-'టూత్ పేస్ట్' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఈనెల 17న జరుగనున్న మూడవ విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జాడీ మహేశ్వరి-రమేష్‌కు కేటాయించిన 'టూత్ పేస్ట్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ రావు కోరారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడవలాంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి 'జాడీ మహేశ్వరి-రమేష్' టూత్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో కాటారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే సదుద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జాడీ మహేశ్వరి-రమేష్‌కు కేటాయించిన 'టూత్ పేస్ట్' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి జాడీ మహేశ్వరి-రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు వారు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని పోతులవాయి సమీపంలో చింతకాని సర్పంచ్‌గా పోటీ చేస్తున్న ఓ అభ్యర్థికి అక్రమంగా మద్యం తరలిస్తున్న నేపథ్యంలో మాటు వేసి పక్కా సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ సుమారు రూ.20వేల వరకు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు

-కారు పార్టీకి 16, అధికార కాంగ్రెస్కు 12,

ఒక స్థానంతో బోణీ కొట్టిన బిజెపి

నల్లబెల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఆదివారం జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ నేపథ్యంలో మండలంలోని 29 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో విపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 16మంది గెలుపొందగా, అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 12మంది విజయం సాధించారు. ఇది ఇలా ఉండగా భారతీయ జనతా పార్టీ 14చోట్ల తమ అభ్యర్థులను ఎన్నికల బరిలో దింపగా మండలంలోని రంగాపూర్ గ్రామం నుండి బిజెపి అభ్యర్థి గెలుపొందారు. దీంతో నల్లబెల్లి మండలంలో బిజెపి బోణీ కొట్టిందని పలువురు పేర్కొన్నారు. మండలంలోని అధికార కాంగ్రెస్ పార్టీ కంటే బిఆర్ఎస్ పార్టీకి అధిక స్థానాలు రావడం పట్ల ఆంతర్యం ఏమిటని పలువురు గుసగుసలు పలుకుతున్నారు. బిఆర్ఎస్ పార్టీకి అధిక స్థానాలు రావడం అధికార కాంగ్రెస్ పార్టీకి తక్కువ స్థానాలు రావడం పట్ల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులే కారణమా అంటూ, మరోపక్క ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నట్లేనా అని పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మండలంలో ఆదివారం జరిగిన రెండో విడత స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడం పట్ల అటు ఎన్నికల అధికారులు ఇటు పోలింగ్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. అతి తక్కువ మెజార్టీతో గెలుపొందిన స్థానాలు కేవలం 10లోపు ఓట్లతో గెలుపొందగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 843 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. దీంతో మొత్తంగా మండలంలోని ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని గెలుపొందిన వార్డు సభ్యుల మెజార్టీలతో, ఉప సర్పంచులను సైతం ఎన్నుకున్నారు. ఆయా పార్టీలలో గెలుపొందిన అభ్యర్థుల గ్రామాలలో డీజే మోతలతో విజయోత్సవ ర్యాలీలతో సంబరాలను జరుపుకున్నారు.

## ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:

మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన పద్మశాలి కులకు చెందిన వార్డు సభ్యులు ఎనగాల మంగతాయి, మిడిదొడ్ల లోకేష్ లతో పాటు సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లను ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర పు రమేష్ ,రుద్ర నాగరాజు, కార్యదర్శులు కుర్రి నరసింహారావు, తాటి సత్యనారాయణ ,సిరిపురం కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తుమ్మ లక్ష్మీ నారాయణ, కొరివి బసవయ్య ,ఉపాధ్యక్షులు గుండ్ల వెంకటేశ్వర్లు (జి. వి )వెనగాల వెంకన్న, ఆమంచి సత్యనారాయణ, తదితరులున్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త:** సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు జరిగిన 36వ నెల నెలా వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో షుగర్, బీపీ, మూర్చ వ్యాధులు, పక్షవాతంతో పాటు కీళ్లు, ఎముకలు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్ లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారు కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ కొంగర రాకేష్ ఎంబీబీఎస్ ఎంఎస్, (ఆర్తో) కీళ్ల ఎముకల వ్యాధి నిపుణులు డాక్టర్ అడపా జయశ్రీ ఎంబీబీఎస్ ఎంఎస్ ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు), డాక్టర్ హస్నద్ బాబా ఎంబీబీఎస్ రోగులకు వైద్య సేవలను అందించారు. వైద్య సేవలకు సహకారం అందించిన వసుంధర ఒకేషనల్ కాలేజ్ కన్వీనర్ ఈగ అనిల్ కుమార్, బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా, వాలంటీర్ లకు ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరు రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన అధునాతన వైద్య సేవలు అందించేందు కోసం నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వైద్య కోసం వచ్చిన వివిధ గ్రామాల వారికి స్థానిక వ్యాపార ప్రముఖులు మాటూరి శేషగిరిరావు, స్వర్గీయ సుగుణ దంపతుల కుమారుడు మాటూరి సుబ్రహ్మణ్యం అల్పాహారంను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వీ రామిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, మందడపు శ్రీనివాసరావు కొంగర నారాయణరావు, షేక్ జమాల్ పాషా, వాలంటీర్ లు గా సేవలు అందించిన కొత్త సోమశేఖర్, దేవులపల్లి సుధాకర్ రావు, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామాల మల్లికార్జున్, వసుంధర ఒకేషనల్ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలలో విజేతలైన సర్పంచ్ లు వీరే

## మండలంలో కాంగ్రెస్ హవా..

**నేలకొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** నేలకొండపల్లి మండలంలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల లెక్కింపు ఫలితాలలో అధిక స్థానాలు











కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 32 గ్రామ పంచాయతీలలో మూడు ఏకగ్రీవం కాగా మిగిలిన 29 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ 17, బిఆర్ఎస్ 7, సిపిఎం 2, ఇండిపెండెంట్లు 3 గ్రామ పంచాయతీలు గెలుచుకున్నారు. ఏకగ్రీవమైన మూడు పంచాయతీలు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందినవే కావడం గమనార్హం. మండలంలో కొత్త సర్పంచ్ ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి శీలం వెంకటలక్ష్మి (బిఆర్ఎస్), ముజ్జుగూడెం బొడ్డు వసంత (కాంగ్రెస్ ), చెరువుమాదారం అమరగాని యల్లయ్య (బిఆర్ఎస్ ), కొత్తకొత్తూరు మాలోతు కళావతి (కాంగ్రెస్), చెన్నారం బట్టిపోతుల నాగమణి (కాంగ్రెస్ ), కొంగర మల్లెంపూడి కృష్ణకుమారి (ఇండిపెండెంట్), రామచంద్రాపురం దుద్దేల పవన్ (కాంగ్రెస్), రాజారాంపేట రాయపూడి రామారావు (కాంగ్రెస్), ఆరెగూడెం (కాంగ్రెస్), సుర్దేపల్లి గరిడేపల్లి సుజాత (కాంగ్రెస్), బుద్దారం మేళ్లచెరువు సత్యం (కాంగ్రెస్), శంకరగిరితండా వడ్డే విశాల (ఇండిపెండెంట్) గువ్వలగూడెం రావెళ్ల జ్యోతి (కాంగ్రెస్), తిరుమలాపురంతండా కమదన ప్రవీణ్ (బిఆర్ఎస్) అమ్మగూడెం పొట్ట లక్ష్మి (ఇండిపెండెంట్), రాజేశ్వరపురం దండా రంగయ్య (బిఆర్ఎస్), సదాశివపురం పాలపాటి సురేష్ (కాంగ్రెస్), కొనాయిగూడెం కోటి సైదారెడ్డి (బిఆర్ఎస్), ముఠాపురం ఏలూరు రామారావు (సిపిఎం), అనాసాగరం బొడ్డు రాంబాబు (సిపిఎం), భైరవునిపల్లి గుండపనేని లక్ష్మణరావు (కాంగ్రెస్), రాయగూడెం బోయిన వేణు (కాంగ్రెస్), కొరట్లగూడెం కొత్తపల్లి త్రివేణి ధరావత్ సరోజినీ (బిఆర్ఎస్), బోదులబండ కట్టెకోల నాగార్జున (కాంగ్రెస్), పైనంపల్లి కుక్కల నరేష్ కాంగ్రెస్), నాచేపల్లి మోనిక (కాంగ్రెస్), అప్పలనరసింహపురం మన్నె రాజేశ్వరి (కాంగ్రెస్), మండ్రాజుపల్లి లావూరి కోటేశ్వరరావు (కాంగ్రెస్), మంగాపురంతండా ధీరావత్ అశోకరాణి (కాంగ్రెస్) గెలుపొందారు. అలాగే, ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఆచార్ల గూడెం కొలిక పొంగు ఉప్పలమ్మ (కాంగ్రెస్), అజయ్ తండా తేజవత్ శివాజీ(కాంగ్రెస్), కట్టుకాచారం నెల్లూరి మోహన్ రావు (కాంగ్రెస్)లు ఉన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో ఈఓ ఆకస్మిక తనిఖీలు



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానం శివాలయం ఎదురుగా గల పాత ప్రసాదం టికెట్ కౌంటర్ స్థలంను సందర్శించి పరిశీలించారు. ఈ స్థలాన్ని భక్తులకు మరింత ఉపయోగకరంగా వినియోగించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులతో దేవస్థానం ఈఓ మాట్లాడి, ప్రసాదం పంపిణీ నాణ్యత, క్యూల నిర్వహణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తుల నుండి వచ్చిన సూచనల మేరకు సంబంధిత విభాగాలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రసాదం విభాగంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, భక్తులతో కలిసి ప్రసాదం కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరు, భక్తులతో వారి ప్రవర్తనను గమనించి, కౌంటర్ల వద్ద భక్తులతో మాట్లాడి ప్రసాదం నాణ్యతపై సమీక్షించారు. ప్రసాదం నాణ్యతను ఎల్లప్పుడూ ఉన్నతంగా ఉంచాలని ప్రసాదం విభాగ అధికారులను ఆదేశించారు. నాణ్యతలో లోపాలు కనుగొనబడితే కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటర్లలో టికెట్ స్కానింగ్ విధానాన్ని కూడా పరిశీలించారు. భక్తుల అభిప్రాయాల ప్రకారం అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కియోస్క్ ప్రాంతాలను పరిశీలించి, కియోస్క్ యంత్రాల పని తీరును సమీక్షించారు. భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ ప్రాంతంలో మరో కొత్త కియోస్క్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయ ప్రాంగణంలో రానున్న వైకుంఠ ఏకాదశి కార్యక్రమానికి సమబంధించిన ప్రాంతంను పరిశీలించి, భక్తుల సౌకర్యం, శ్రేయస్సు కోసం మెరుగైన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన సూచనలు చేశారు.దాతల విభాగం లో కూడా ఆకస్మిక తనిఖీ నిర్వహించి, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. దాతల విభాగంలో అందుబాటులో ఉన్న వివిధ పథకాల వినియోగంపై భక్తులతో మాట్లాడారు. ఆ విభాగంలోని సిబ్బంది భక్తులకు అన్ని పథకాలు, వాటి లాభాలను స్పష్టంగా, మర్యాదపూర్వకంగా వివరించాలని ఆదేశించారు. ఇట్టి జారీ చేసిన ఆదేశాలపై సంబంధిత అన్ని విభాగాలు తక్షణమే చర్యలు తీసుకుని, భక్తులకు మెరుగైన సేవలు, పారదర్శకత, సంతృప్తిని అం దిం చేలా పనిచేయాలని సూచించారు. భక్తుల సౌక ర్యం, సేవల నాణ్యత, పారదర్శకతను మరిం త మెరుగుపరచడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు . భక్తుల నుండి వచ్చి న సూచనలను పరిగణనలోకి తీసుకుని, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ తక్ష ణమే సరిదిద్దు చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాం టి లోపాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చేశారు.

# మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**నేలకొండపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం నేలకొండపల్లి మండలం నందు ప్రశాంతంగా ముగిశాయి. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో 3 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 29 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. మండలంలో 91.01 శాతం ఎన్నికల పోలింగ్ నమోదయింది. పురుషులు 20,677 మంది, స్త్రీలు 22,480 మంది మొత్తం 43,858 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరెగూడెం గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వరి గడ్డి వాములను దగ్ధం చేసుకున్నారు. ఆదినారాయణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. నేలకొండపల్లి, మోటాపురం,



ముజ్జుగూడెం తదితర గ్రామాలలో స్వల్ప ఘర్షణలు మినహా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగలేదు. పోలింగ్ కోసం ఓటర్ లను పోటీలు పడి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ బి.రామానుజం సందర్శించారు. ఎలాంటి గొడవలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగాపురంతండా, కోనాయిగూడెం తదితర కేంద్రాలలో పోలింగ్ సమయం అయిపోయిన తర్వాత ఓటర్ లు పోలింగ్ కేంద్రంకు రావటంతో అధికారులు అనుమతించలేదు. దీంతో నిరాశగా వెనుతిరిగారు. పలు పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులను అధికారులే పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకెళ్లారు. సుర్దేపల్లి లో 96.01 శాతం, చెరువుమాధారంలో 85.23 శాతం పోలింగ్ జరిగింది.

# స్వతంత్ర అభ్యర్థి నాగరాజు మృతి

**నేలకొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా ఓ స్వతంత్ర అభ్యర్థి మృతి చెందిన ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన దామాల నాగరాజు (40) పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థి గా ఎన్నికల బరిలో నిలిచారు. సూర్యాపేట జిల్లా కోదాడ లోని ఓ ప్రవేట్ కాలేజీలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గత నామినేషన్ ల విత్ డ్రా సందర్భంగా అనుకోకుండా దామాల



నాగరాజు పడిపోవడంతో ఖమ్మంలోని హాస్పిటల్లో వైద్యం కోసం చేర్పించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం దామాల నాగరాజు మృతి చెందారు. సర్పంచ్ అభ్యర్థి బరిలో ఉండి పోలింగ్ జరుగుతున్న నేపధ్యంలో దామాల నాగరాజు మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. దామాల నాగరాజు బ్రెయిన్ డెడ్ తో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

# ఎన్నికల ప్రక్రియను పరిశీలించి న ఎస్పీ

**మునగాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాధవరం, కలకోవ, మునగాల గ్రామాలలో రెండవ విడత లో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలపోలింగ్ ప్రక్రియను ఆదివారం జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను, పోలీసు బందో బస్తును ఆయన పరిశీలించారు, పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును ఉపయోగించుకుని బయటకు వస్తున్న వృద్ధునితో మాటకలిపి వృద్ధుని అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు., ఓటు వేసినట్లు వృద్ధుడు సంతోషం వ్యక్తపరిచారు. ఎన్నికల ఫలితాల అనంతరం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు చెలరేగకుండా స్థానిక పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ స్థానిక పోలీసులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.మొత్తం 54,944 ఓట్లు.**

**పోలైన ఓట్లు 45,565.పోలింగ్ శాతం 82.93.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో రెండవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రెండవ విడతలో వెంకటాపూర్, ములుగు , మల్లంపల్లి, మండలాలలోని 37 సర్పంచు స్థానాలకు, 315 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రెండవ విడత ఎన్నికల ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పోలీసులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండవ విడత మల్లంపల్లి , ములుగు , వెంకటాపూర్ మూడు మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించగాఎన్నికల పోలింగ్ 82.93 శాతం నమోదు అయింది. మూడు మండలాల్లో కలిపి మొత్తం 54,944 ఓట్లు ఉండగా, 45,565 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 82.93 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.మల్లంపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 10,883 మంది ఉండగా,9,265 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మల్లంపల్లి మండల వ్యాప్తంగా 85.13 శాతం నమోదు అయింది.ములుగు మండలంలో మొత్తం ఓటర్లు 20,470 మంది ఉండగా, 16,479 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 80.50 శాతం నమోదు అయింది.వెంకటాపూర్



మండలం లో మొత్తం ఓటర్లు 23,591 మంది ఉండగా, 19,821 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 84.02 శాతం నమోదు అయింది.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు జరిగిందని, ప్రజలు ఎన్నికల సంగం నియమాలు ఎప్పటి కప్పుడు పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకరించారని తెలిపారు. ఈ నెల 17 తేదీన జరగనున్న 3వ విడత ఎన్నికలకు కూడా ప్రజలు ఎన్నికల సంగం, జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనలు పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు సహకరించాలని సూచించారు. మూడవ విడత ఎన్నికలు జరగనున్న కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల్లో ప్రచార కార్యక్రమాలు 15 వ తేదీ (సోమవారం) సాయంత్రం 5 గంటలకు ముగుస్తాయని తెలిపారు. ప్రచార కార్యక్రమాలు ముగిసిన సైలెన్సు రోజుల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి మరింత పటిష్టంగా అమలు చేయాలని అన్ని శాఖల నోడల్ టీములను కలెక్టర్ ఆదేశించారు.ఈ నెల 15వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ములుగు వార్త

## ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలి

**.ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఎన్నికలు గ్రామ పంచాయతీ




ఎన్నికల నిర్వహణలో భాగంగా ములుగు మండలంలోని ఇంచర్ల, బరిగలాని పల్లి, జవహర్ నగర్, వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్, ఎల్లారెడ్డిపల్లి, నల్లగుంట, పాలంపేట, రామంజపూర్, నారాయణ గిరి నర్సాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షించి, పోలింగ్ స్థావరాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి వివాదాలు, అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## విఆర్ కె పురం గ్రామ పంచాయితీలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ప్రభాత వార్త వెంకటాపురం





బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి డి రమ్య ఎన్నికల గుర్తు కత్తెర పై ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ నాయకులు. గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పనులు విస్తృతంగా ప్రజలకు వివరిస్తున్నారు. బిఆర్ఎస్ సర్పంచ్ గా వి ఆర్ కె పురం గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తున్నారు . ఏ నిధులు అయినప్పటికీ 80 శాతం సిసి రోడ్లు 20 శాతం కంకర రోడ్లు వేసుకొని అభివృద్ధి చేసిన ఘనత ఒక బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని కాంగ్రెస్ కలబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. ఆరుగారంటీలు 60 అబద్ధాలు అనే నినాదంతో ముందుకు వచ్చిన ప్రభుత్వం గ్రామ పంచాయతీల పాలనను విస్మరించిందన్నారు. వీఆర్కే పురం గ్రామపంచాయతీలో మట్టి పోయాక పోగా వీధిలైట్లు కూడా గతి లేని పరిస్థితిలో గ్రామపంచాయతీ ఉందన్నారు. కావున ప్రజలే ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు.వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు వాటర్ ట్యాంకులు కట్టించి ప్రతి వీధిలో నల్లాలు పెట్టించి ప్రజలకు అందు బాటులో ఉన్నామన్నారు.కాంగ్రెస్ పాలనలో రెండున్నర సంవత్సరాలలో గ్రామ పంచాయతీలు పడకేసాయి అన్నారు. పంచాయితిలో పార్కు నిర్మాణం, స్మశాన వాటిక నిర్మాణం , మంచినీటి సౌకర్యం కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. మళ్ళీ మీ ముందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డి రమ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి మీ ముందుకు వస్తున్నారన్నారు. మీ ఓటు కత్తెరకు వేసి గెలిపించి గ్రామపంచాయతీ అభివృద్ధి సహకారం అందించాలని కోరారు.మా గ్రామ పంచాయితీ బాధ్యత మేము చూసుకుంటాం అనే నినాదంతో ప్రచారంలో బిఆర్ఎస్ దూసక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

**7 వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం**

**పాల్గొన్న గుమ్ముల మోహన్ రెడ్డి,అబ్బగోని రమేష్ గౌడ్**

**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 14** నల్గొండ పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు ఆదివారం నల్లగొండ పట్టణంలోని 7వ వార్డు లూయిస్ నగర్ లో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ స్థానిక వార్డు ఇన్చార్జి గుండగోని సాయితో కలిసి ఒర్సు శ్రీను నర్సమ్మ దంపతులు



నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు కాక నల్లగొండ పట్టణంలోనే 550 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 70 శాతం ఇండ్లు నిర్మాణ దశలు ఉన్నాయని, ఇవన్నీ రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం చేసిన శ్రీను నర్సమ్మ దంపతులను అభినందించారు.నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ లూయిస్ నగర్ లో ఒర్సు శ్రీనునరసమ్మ దంపతులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని ఎంతో అందంగా నిర్మించుకున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అపోహలు వీడి ఒకసారి లూయిస్ నగర్ లో ఒర్సు శ్రీను దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని సందర్శించాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే నల్గొండ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్జ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబా, కత్తుల కోటి,ఖలీల్, ఎండి జావిద్, యాదయ్య, పిల్లి రమేష్ యాదవ్, అశోక్, పాదం అనిల్ , యువజన కాంగ్రెస్ నాయకులు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురి పార్టీ ప్రాథమిక సభ్యత్వం రద్దు

**కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్**

**కేతేపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12** గత కొద్ది రోజులుగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతున్న పలువురిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ ఈ మేరకు ఆదివారం మండల కేంద్రమైన కేతేపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేతపల్లి మండలం కోట పుల్లయ్య చీకటి గూడెం భయ్యా అంజయ్య కొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కుమ్మరి నాగయ్య మాజీ సర్పంచ్ కొర్లపాడు వీరిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. వీరికి పార్టీకి ఇకనుండి ఎటువంటి సంబంధం లేదు. మీరు పార్టీ గుర్తును గానీ లోగో గాని పార్టీ నాయకుల ఫొటోస్ గాని ఉపయోగించకూడదు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు నేను కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ పత్రిక మిత్రులకు తెలియజేయునది ఏమనగా..గతకొన్ని రోజులుగా జరగనున్న స్థానిక సస్థలం ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నవారు అందుగ్గాను సస్పెన్స్ చేయడం జరిగింది..1) కోట పుల్లయ్య ( చీకటి గూడెం ) ..2) భయ్యా అంజయ్య (కొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు) ..3) కుమ్మరి నాగయ్య (మాజీ సర్పంచ్ కొర్లపహాడ్ )వీరిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి రద్దు చేస్తూ నిర్ణయం చేస్తున్నాను వీరికి పార్టీకి ఇకనుండి ఎటువంటి సంబంధం లేదు వీరు పార్టీ గుర్తును గాని లోగో గాని పార్టీ నాయకుల ఫొటోస్ గాని ఉపయోగింకజడానికి వీలు లేదు..ఇట్లు కేతేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్

# చిట్యాల మండలంలో గెలుపొందిన సర్పంచులు వీరే

చిట్యాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త



చిట్యాల మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. 26 గ్రామపంచాయతీలకు గాను 5 గ్రామ పంచాయతీలలో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 21 గ్రామపంచాయతీల సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికలు నిర్వహించారు. అందుకు తండా సర్పంచ్ గా కాసం మాధవి, బావు సింగ్ పల్లి సర్పంచ్ గా ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అలాగే చైన్ పాక గ్రామ సర్పంచ్ గా మాంత రామ్ మనోహర్, సన్నగరిగా సర్పంచిగా సిరి పల్లి జంపయ్య, చింతకుంట రామయ్య పల్లి సర్పంచ్ గా మటిక సుజాత రవీందర్, గిద్దె ముత్తారం సర్పంచిగా బుర్ర చంద్రకళ, గోపాలపురం సర్పంచ్ గా గొర్రె శశి కుమార్, గుంటూరు పల్లి సర్పంచ్ గా గుంటుపల్లి నాగమల్లేశ్వరరావు, జడల్ పేట సర్పంచ్ గా కర్రు లక్ష్మీ ప్రతాపరెడ్డి, జూకల్ సర్పంచ్ గా ఎలగొండ సంధ్యారాణి తిరుపతి, కైలాపూర్ సర్పంచ్ గా కోడారి ఓదెలు, కాల్వపల్లి సర్పంచ్ గా పులి అంజిరెడ్డి, కొత్తపేట సర్పంచిగా ఉమ్మనవేని పద్మ, లక్ష్మీపురం తండా సర్పంచ్ గా బానోతు స్వరూప, ముచ్చినిపర్తి సర్పంచిగా ఇంగిలి రాజేందర్ గ్రీవంగా ఎన్నికయ్యారు. నైన్ పాక సర్పంచిగా నక్క భాస్కర్, నవాబుపేట సర్పంచ్ గా పర్లపల్లి రవి, పాసిగడ్డ తండా సర్పంచ్ గా లావుడ్య రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామచంద్రపురం సర్పంచ్ గా గాజే హేమలత అశోక్, తిరుమలాపూర్ సర్పంచ్ గా జన్నె సురేష్, వరి కోలుపల్లి సర్పంచిగా పాశం పుష్పలత, వెంచరామి సర్పంచిగా కాసు రమ, వొడితల సర్పంచిగా బండి భగవాన్, ఇలేటి రామయ్య పల్లి సర్పంచ్ గా కోడారి అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిట్యాల సర్పంచ్ గా తౌటం లక్ష్మి గెలుపొందారు. పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 15 మనది, బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 10 మంది, బిజెపి అభ్యర్థి ఒకరు గెలుపొందారు.

# ఏటూర్‌నాగారం వార్త

## భూపాలపల్లి మండలంలో ప్రశాంతంగా పోలింగ్..

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త: భూపాలపల్లి మండల వ్యాప్తంగా రెండో విడత పోలింగ్ ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది పోలింగ్ నిర్వహణ 7 గంటలకు ప్రారంభం కాగా మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిబంధనల ప్రకారం నిర్వహించారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. మండల వ్యాప్తంగా 26 గ్రామపంచాయతీలు ఉండగా కాంగ్రెస్ పార్టీ 12, బీఆర్ఎస్ పార్టీ 13, ఇండిపెండెంట్ ఒకరు గెలుపొందారు. కాగా మండలంలోని గొర్లవీడు పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ లు వేరువేరుగా పరిశీలించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఉదయం నుంచి సాయంత్రం ఫలితాలు వెలువడే వరకు అన్ని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగాయి

## ప్రజా ప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మండలంలో



నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను మండలంలోని అక్కనపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన వారిని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయం శ్రీధర్ రెడ్డి, గాయం శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ ముద్దం నిర్మల, కోణం సత్యనారాయణ, ముద్దం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించండి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14

నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలో కొలువైన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, కాలభైరవ స్వామి, దుర్గాదేవి సమేతంగా విభిన్న ఉపాలయాలతో నూతనంగా పట్టణ కేంద్రానికి చెందిన గురిజ అశోక్ స్వామి నిర్మించిన దేవాలయాల అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించాలని, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను కోరారు ఆలయ నిర్వహకులు. ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్ జెరిపోతులచేసి ఆశీస్సులను అందజేశారు. సకల దేవతల కృపతో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ,ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అర్చకులు ఉత్తరపల్లి నరసింహచారి, నాయకులు,కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్నీ పరామర్శించిన ఎమ్మెల్సీ

**చిట్యాల, డిసెంబర్14, ప్రభాతవార్త** మున్సిపాలిటీ కి చెందిన పల్లపు రాజశేఖర్ శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి మరణించారు. రాజశేఖర్ మృతి పట్ల పిసిసి ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ యం యల్ సి చెరుపల్లి సీతారాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రాజశేఖర్ మృతదేహం పై పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ పార్టీల నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, గుండెబోయిన సైదులు, వనమా వెంకటేశ్వర్లు, మారగోని ఆంజనేయులు, లడే రాములు, బొడ శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న ఎస్ సి వి ఎన్ ఫౌండేషన్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14** రోడ్డు ప్రమాదంలో ఎదిగిన కుమారుడి



కోల్పోయి చింతిస్తూ బాధపడుతూ జీవిస్తున్న ఆ కుటుంబానికి ఎస్ సి వి ఎన్ ఫౌండేషన్ సభ్యులు తమ ఆర్థిక సహాయంతో అండగా నిలిచారు. మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన బొంతల యాదయ్య మనవడు ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మరణించారు. కూతురికి తీరని శోకం మిగిల్చిపోయిన మనవడి కుటుంబాన్ని చూసి ఆ తండ్రి మరింతగా విలపించారు. నిరుపేదలైన ఊరి ఆడిబిడ్డ కొడుకు మృతి చెంది పుట్టెడు దుఃఖంలో ఉంది పేదరికంతో సతమతమవుతున్న ఆ కుటుంబానికి ఎస్ సి వి ఎన్ ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు భవిష్యత్తులో,తపౌండేషన్ సభ్యులు. వారి దాతృత్వానికి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో మంచి గుర్తింపు సాధించాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14** సేవా కార్యక్రమాలకు మారుపేరైనటువంటి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చక్కటి సేవా కార్యక్రమాలతో అందరికీ సేవలందిస్తూ మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు నార్కెట్పల్లి వాసవి క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ దేవర శెట్టి నారాయణ. నార్కెట్పల్లి వాసవి క్లబ్ నూతన కార్యవర్గానికి ఆయన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి మాట్లాడారు. వీరి ఎన్నిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అందర్నీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోటగిరి రామకృష్ణ, పసునూరి శ్రీనివాస్, పాల్వాయి ప్రసాద్, బిళ్ళకంటి శ్రీకాంత్ , బాశెట్టి శ్రీనివాస్,స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలి...

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14



మార్పు కోసం అవకాశం ఇవ్వాలి అంటూ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జేరిపోతుల భరత్ కుమార్ చేసిన విజ్ఞప్తిని మన్నిస్తూ ప్రజలు భారీ మెజార్టీతో అతనికి సర్పంచ్ పదవిని అందజేశారు. యువత రాజకీయాల్లోకి వచ్చి పదవులను చేపట్టి గ్రామ అభివృద్ధిని మరింత ఉరకలెత్తించాలంటూ నార్కట్పల్లి ఆర్యవైశ్యులు ఆదివారం ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఆర్యవైశ్య యువ నాయకులు అర్చకుల చేత వేద ఆశీస్సులు అందింపజేశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించి గ్రామ అభివృద్ధి మరియు ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నార్కట్పల్లి ప్రముఖ వ్యాపారవేత్త పసునూరి దయాకర్,అర్థం శ్రీనివాస్, బిళ్ళ కంటి శ్రీకాంత్, బండారు రమేష్, పబ్బతి ప్రసాద్, ఇదుకుల్లా సంపత్ అర్థం ఫణీంద్ర, బండారు హరి, తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజా శ్రీనివాస్ గెలుపు తథ్యం

### తెలంగాణ ఉద్యమ నేత కత్తెరపల్లి దామోదర్

డిసెంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆదివారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి శ్రీమతి తడక నీరజశ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ఉద్యమ నేత గ్రామ ఎన్నికల ఇన్చార్జి కత్తెరపల్లి దామోదర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తడక నీరజ శ్రీనివాస్ ను గెలిపిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వంగేటి వేణు, ఈసంపల్లి



కరుణాకర్ మండ సంజయ్ గౌడ్, కాకాణి శ్రీధర్, గుర్రపు రవికుమార్ తుప్పరి రమేష్, అర్షి మధుకర్, కావాటి రాజు శేఖర్, ప్రవీణ్, రామస్వామి, ఉప్పలయ్య, యువజన నాయకులు వార్డ్ మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది.




## గట్టికల్లు గ్రామ సర్పంచ్ చెవ్వు హేమలత కాశి విజయ దుందుభి

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14



మండలం గట్టుకల్ గ్రామంలోని చెవ్వు హేమలత కాశీనాథం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన చెవ్వు హేమలత బిఆర్ఎస్ అభ్యర్థి పై గణ విజయం సాధించి గట్టికల్లు గ్రామ ప్రజలకు ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆశీర్వాదంతో అభివృద్ధి చేసి జిల్లాలోనే నెంబర్ వన్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాకు ఇంతటి బాధ్యతను అప్పజెప్పిన గట్టిగల్లు గ్రామ ప్రజలకు సదా రుణపడి ఉంటానని అలాగే వారి అమూల్యమైన ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరద బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే నాయిని

### సుమారు 2000 కుటుంబాలకు రేషన్ సరుకుల పంపిణ

అక్టోబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో తీవ్రంగా దెబ్బతిన్న వరద బాధిత కుటుంబాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రేషన్ సరుకులు పంపిణీ చేశారు. వరదల వల్ల ఇళ్ళు, జీవనోపాధి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2000 కుటుంబాలకు అవసరమైన రేషన్ సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 11వ డివిజన్లో జరిగిన పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వరదల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిన సుమారు 500 కుటుంబాలకు రేషన్ సరుకులు స్వయంగా అందజేశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వం మరియు తమ వంతు సహాయం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. వరదల నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు సహాయ చర్యలు చేపట్టినప్పటికీ, అది సరిపోదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా నెస్ స్టీల్ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపి, వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ చొరవకు స్పందించిన నెస్ స్టీల్ సంస్థ సహకారంతో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అదనపు సహాయం అందించాలనే ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే రానున్న రోజుల్లో భారీ వర్షాల కారణంగా మళ్లీ నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి వంటి చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి , నెస్ స్టీల్ సంస్థ ప్రతినిధులు బోస్కో,ఇన్నారెడ్డి , స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, నాయకులు కమల్, సమద్, ఝాన్సీ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గ్రామ సర్పంచ్ కనుకుట్ల మంజుల అశోక్ గెలుపు

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14



రాయపర్తి మండలం కొండపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గం అభ్యర్థి కనుకుట్ల మంజుల అశోక్ ముదిరాజు బి ఆర్ఎస్ అభ్యర్థి చిర్రా దేవేంద్ర పోటీలో పాల్గొనగా వారి మీద భారీ మెజారిటీతో కనుకుంట్ల మంజుల అశోక్ విజయం సాధించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేసుకుంటున్నాను.ఇట్టి విజయాన్ని అందించిన కొండాపురం గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నన్ను ఇంత మెజారిటీ అందించి సర్పంచి పదవిపై కూర్చోబెట్టినందుకు అదే నమ్మకంతో కొండపురాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రెండో విడత పంచాయతీ ఎన్నికల పోరు ఆదివారం మిర్యాలగూడ



డివిజన్ పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో పకడ్బంధి ఏర్పాట్లు చేయగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అయింది. చలి తీవ్రత ఉన్నప్పటికీ తెల్ల వారు జాము నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు బారులు తీరారు. ఎన్నికలు జరుగుతున్న తీరును నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎప్పటికప్పుడు ఆరా తీశారు. దామరచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పోలింగ్ కేంద్రంలోని ఒక బూతు లోపల ఎక్కువ మంది ఓటర్లు నిలబడి ఉండడంపై ప్రిసైడింగ్ అధికారి సంధ్య పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినదుకు పి ఓ సంధ్యకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని సహాయ ఎన్నికల అధికారిని ఆమె ఆదేశించారు. అనంతరం ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ముఖాముఖి మాట్లాడి, ఓటు వేసేందుకు తీసుకువచ్చిన గుర్తింపు కార్డుల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, పోలింగ్ కేంద్రాల నుండి బాలెట్ బాక్స్ లను స్టిటలకు తరలించి భద్రపరిచే బాధ్యత ఎంపీడీవోలదే నన్నారు.

## మిర్యాలగూడ డివిజన్ లో 88.78 శాతం పోలింగ్ నమోదు

మిర్యాలగూడ డిసెంబర్ 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఆదివారం రెండో విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో కలిపి 88.78 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు పేర్కొన్నారు. అత్యధికముగా మాడ్గులపల్లిలో 92.34శాతంమిర్యాలగూడ మండలంలో అత్యాల్పంగా 85.79 శాతం పోలింగ్. మండలాల వారీగా పోలైన ఓట్ల శాతం ఇలా ఉన్నాయి.అడవిదేవులపల్లి మండలం లో 13915 ఓట్లు ఉండగా 12,687 (91.17) ఓట్లు పోలయ్యాయి. అనుముల లో 20,349 ఓట్ల కు గాను 18,587(91.34) దామరచర్ల 40313 ఓట్ల కు గాను 35898(89.05), మాడ్గులపల్లి లో 24212 ఓట్లకుగాను19357(92.34) శాతం, మిర్యాలగూడ మండలంలో 53537 ఓట్లకుగాను45928(85.79), నిడమానూరు 36094 ఓట్లకు గాను 32075(88.87), పెద్ద వూర 32742 ఓట్ల కు గాను 28496(87.03), త్రిపురారం 31763ఓట్ల కు గాను 28124 (88.54), తిరుమలగిరి సాగర్ 26082 ఓట్లకు గాను 23276(82.94) వేములపల్లి 20568 ఓట్లకు గాను 18424 (89.58) ఓట్ల చొప్పున పోలయ్యాయి. మొత్తం 299576 ఓట్ల కు గాను 265852 ఓట్లు పోలయ్యాయి. సగటున 88.74 ఓటు శాతం నమోదు అయింది. అత్యధికముగా మాడ్గులపల్లి మండలంలో 92.34 అత్యాల్పంగా మిర్యాలగూడ 85.79 శాతం ఓట్లు నమోదు అయ్యాయి.

## అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో సర్పంచికి సభ్యులకు సన్మానం

.తిరుమలగిరి డిసెంబర్ 14 ప్రభాతవార్త.

అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో యూత్ సీనియర్ సభ్యులు బోయపల్లి కిషన్ గ్రామ సర్పంచిగా ఎన్నిక అయిన సందర్భంగా మరియు యూత్ సభ్యులు రెండవ వార్డ్ మెంబర్ కాకర్ల సరిత రమేష్ పదవ వార్డ్ మెంబర్ కొడిదల రాజు,బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాక మహేష్ ను ఘనంగా అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు కోలా యాకన్న,గౌరవ అధ్యక్షులు కాకర్ల రమేష్ యూత్ మాజీ అధ్యక్షులు దయా యాదవ్,కోలా మహేష్,యూత్ ఉపాధ్యక్షులు పాలబిందెల ఉమేష్,ప్రధాన కార్యదర్శి కారుపోతుల సంతోష్ కుమార్,యూత్ సీనియర్ సభ్యులు భీంరెడ్డి అనంతరెడ్డి, పయంల సురేష్,సురేందర్ రెడ్డి,కోల మధు,కోలా మహేష్,నక్క నాగరాజు,పాక అవిలయ్య,నక్క మహేష్,శీరీ సమీర్,తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి బయటపడ్డ శానిటేషన్ నిర్లక్ష్యం

**రోగులకు ప్రమాదకరంగా**

**మారినా ఎలుకలు**

**రోగి పై ఎలుకల దాడి తో**

**బంధువుల ఆందోళన**

**ఎంజిఎం కు చేరుకున్న**

**డిఎంఈ నరేంద్ర కుమార్**

**ఎంజిఎం వరుస సంఘటనలపై ఆరా**

వరంగల్ సిటీ డిసెంబర్14 ప్రభాతవార్త

ఉత్తర తెలంగాణ కు పెద్ద దిక్కుగా ఉన్న పెద్ద ఆసుపత్రి ఎంజిఎం లో జరుగుతున్న వరుస సంఘటనల పై శానిటేషన్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మరోసారి బుజువైంది.రోగం నయం చేసుకోవడానికి ఎంజిఎం కు వచ్చిన రోగుల పాలిట ఎలుకలు యమ పిశాచాలై రోగుల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి.గతంలో ఎలుకలు దాడి చేసిన సంఘటన లో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.ఆ సంఘటన రాష్ట్రం మంత సంచలనం సృష్టించింది.దానితో ఎంజిఎం అధికారుల పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నారు.తాజా గా నందిగామ గ్రామానికి చెందిన భరత్ కుమార్ అనే వ్యక్తి ఆర్థోపెడిక్ డిపార్ట్మెంట్ లో కాలుకు సర్జరీ జరిగి చికిత్స పొందుతున్నారు. శనివారం వ్యక్తి ఉన్న వెంచర్ పైకి ఎలుకలు చేరుకొని పేషెంట్ ఉంగరం వేలు ను కొరకడం తో రక్త స్రావం కావటం తో పేషెంట్ బంధువులు ఆసుపత్రి సిబ్బంది కి సమాచారం అందించారు. అప్రమత్తమైన డాక్టర్లు పేషెంట్ కు టిటి ఇంజాక్షన్ ఇచ్చినట్టు సమాచారం.ఒక వేళ పేషెంట్ కు ఇన్ఫెక్షన్ సంభవిస్తే లేనిపోని రాద్ధాంతం జరుగుతాదని బావించిన డాక్టర్లు.పేషెంట్ ను ఇంటికి పంపించే ప్రయత్నం చేస్తున్నారని పేషెంట్ బంధువులు ఆరోపిస్తున్నారు.



శానిటేషన్ నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి సంఘటనలు ఆసుపత్రి లో రోజురోజుకు పెరిగి పోతున్న చూస్తు ఉన్నారు. ఎంజిఎం లో ఎక్కడా చూసిన అపరిశుభ్రంగా, అస్తవ్యస్తంగా తయారైంది. ఎలుకలు,కుక్కలకు నిలయంగా మారింది.నెలల తరబడి నిర్లక్ష్యంగా శానిటేషన్ కాంట్రాక్ట్ వ్యవహారం ఉన్న చర్యలకు ముందడుగు వేయడం లేదని బాధితులు అంటున్నారు.ఎంజిఎంలో జరుగుతున్న వరుస సంఘటన లకు,ఎలుకలు చేస్తున్న దాడుల పై ఎవరు బాధ్యత వహిస్తారు అని రోగులు,వారి బంధువులు, ప్రజలు ఎంజిఎం తీరు పై ప్రశ్నిస్తున్నారు.

**ఎంజిఎంలో తనిఖీ చేసిన డిఎంఈ**

ఎంజిఎం లో జరుగుతున్న వరుస సంఘటనలపై డిఎంఈ నరేంద్ర కుమార్ తనిఖీ చేశారు. ఎంజిఎం లో శానిటేషన్ నిర్లక్ష్యం వలన జరుగుతున్న సంఘటనలు, సిబ్బంది జీతభత్యాల నిలువు దోపిడి పై ప్రభుత్వం



సిరియస్ గా ఉండడంతో ఆదివారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ)అధికారి నరేంద్ర కుమార్ ఎంజిఎం కు చేరుకున్నారు.రోగి పై ఎలుకల దాడి,శానిటేషన్ నిర్లక్ష్యం, సిబ్బంది,కాంట్రాక్ట్ కాలాపరిమితి వివరాలు, ఎంజిఎం కు సంబంధించిన తదితర అంశాలపై ఆరా తీసినట్టు సమాచారం.

# కన్నుల పండుగగా లక్ష్మీ నారాయణ స్వామి వారి కల్యాణం

**కుటుంబ సమేతంగా**

**హాజరైన ఎమ్మెల్యే నాయిని**

డిసెంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 51 వ డివిజ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఎంతో వైభవంగా జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె డాక్టర్ శ్రీ గోదా రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అర్చక బృందం సాదర స్వాగతం పలికారు. అనంతరం కన్నుల పండుగగా జరిగిన



స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఆసాంతం ఎమ్మెల్యే నాయిని తిలకించారు. లోక కల్యాణార్థం చేపట్టిన ఈ కార్యక్రమం అంతా మంచి జరగాలని ఎమ్మెల్యే నాయిని ఆకాంక్షించారు.ఈ వేడుకలో సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొండ నాగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ రంగనాయకమ్మ , నరేందర్, సబితా రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండలో ఆకర్షనీయంగా రెండు హరితహారం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

గీసుగొండ డిసెంబర్ 14 ప్రభాతవార్త.

గీసుగొండ. మండలంలో రెండవ సాధారణ ఎన్నికలలో భాగం గా పోలింగ్ కేంద్రాలను ఒక వినూతన పోకడలో గీసుకొండ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అదేవిధంగా గంగాదేవి పల్లె హై స్కూల్లో గ్రీన్ మోడలింగ్ పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా, అత్యద్భుతంగా ఏర్పాటు చేయడం ఒక వింత. దీని ముఖ్య ఉద్దేశం ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించడమే .అంటే పోలింగ్ శాతాన్ని పెంచడం అని అర్థం. ఈ విధంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఏర్పాట్లు చేయించారు.ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం ఓటర్ శాతాన్ని పెంచడం కోసం ఆదర్శ గ్రామమైన గంగాదేవి పల్లె మండల కేంద్రమైన గీసుకొండ లను ఎన్నుకొని ఆ పోలింగ్ కేంద్రాలను వచ్చని మొక్కలతో, బంతిపూల అలంకరణలతో, కొబ్బరి తోరణాలతో ,ప్లాస్టిక్ రహిత సామాగ్రితో ఆహ్లాదకరమైన హరిత వాతావరణం మధురానుభూతులు




పొందే విధంగా ఆ ప్రాంత పోలింగ్ అధికారులు ఐదు రోజులు అహర్నిశలు కష్టపడి ఏర్పాటు చేశారు. వారికి ఆ రెండు గ్రామాల ప్రజలు రుణపడి ఉంటారని చెప్పవచ్చు.ఓటరు దృష్టి ఆ గ్రీనరిపై కేంద్రీకృత మవడమే కాక ఓటరు తన ఓటును ఎలా సద్వినియోగపరుచుకోవాలి అని మంచి భావన రేకెత్తే విధంగా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాలలో మంచి సూక్తులను ఓటరు ప్రలోభ పడడానికి అవకాశం లేకుండా కేంద్రాలలోఏర్పాటు చేశారు. ఈ మోడల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మన వరంగల్ జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఆ ఏర్పాట్లను చేసిన ఆ పోలింగ్ కేంద్రాల అధికారులను ప్రశంసించారు.మొత్తం మీద గీసుకొండ మండల కేంద్రంలో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక శాతం పోలింగ్ 90!! పైచిలుకు అయ్యింది . అదే కాక ప్రశాంతంగా జరిగింది.మరొక అద్భుతమైన విషయము మండల రెవెన్యూ అధికారి రియాజుద్దీన్ ఒక వృద్ధురాలుని వీల్ చేరుపై కూర్చోబెట్టుకుని పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లి ఆమెతో ఓటు వేయించారు. అది ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో వారితోపాటు వరంగల్ ఖిఆర్డీవో సుమఖి మండల అధికారులు రియాజుద్దీన్, కృష్ణవేణి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## నగరంలో పూజోత్సవంగా మహాపడి పూజ

వరంగల్ సిటి డిసెంబర్ 14 ప్రభాతవార్త



నగరంలోని ఖిలావరంగల్ పెట్రోల్ పంపుకు చెందిన మకరజ్యోతి కుటీరం గురుస్వామి తోటకూరి రవీందర్ నిర్వహించిన మహాపడి పూజ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ పడిపూజ ఉత్సవానికి మాలదీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులతో ఖిలావరంగల్ పెట్రోల్ పంపు విద్యానగర్ కాలనీ అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మున్నూరుకాపు వాణిజ్య విభాగం అధ్యక్షులు గజ్జెల రామకృష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సహాయ కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్ పూజలో పాల్గొని వేదబ్రాహ్మణులచే తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## దివ్యాంగులను సన్మానిస్తున్న కేరళ ఉపాధ్యాయులు

**దివ్యాంగుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

వరంగల్ సిటీ డిసెంబర్ 14 ప్రభాతవార్త

దివ్యాంగుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామంలోని కార్మెల్ దివ్యాంగుల పాఠశాలలో శనివారం 2007 పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2007లో విద్యా బోధన చేసిన నాటి ఉపాధ్యాయులు కేరళ రాష్ట్రంలో స్థిరపడగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురించి కేరళ ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ సీమ సిస్టర్, శోభా సిస్టర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. దివ్యాంగులు ఆనాటి గత స్మృతులను నెమరు వేసుకున్నారు పలువురు వివిధ రంగాలలో స్థిరపడ్డారు. అందులో శివనగర్ కి చెందిన బత్తిని దినేష్ కుమార్ వరంగల్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో స్థిరపడ్డారు పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా అందరూ ఒకచోట కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా ఉత్సాహంగా ఉపాధ్యాయులతో కలిసి గడిపారు. కేరళ నుండి వచ్చిన ఉపాధ్యాయులకు దినేష్ కుమార్, శ్రీకాంత్ తదితర విద్యార్థులు సిస్టర్స్ కు మెమెంటూ అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల విద్యార్థులకు సిస్టర్స్ తమ బ్లెస్సింగ్స్ అందజేశారు. ఉపాధ్యాయులు తమ చరవాణిలో దివ్యాంగ విద్యార్థుల తో కలిసిన ఫోటోలు దిగి తమ జ్ఞాపకార్థం ఆ ఫోటోలను తమ వెంట తీసుకుని వెళ్లారు విద్యార్థులతో కలిసి దిగిన ఫోటోలను వారి చరవాణిక్లకు వాట్సప్ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల తల్లిదండ్రులు, బంధువులు , శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# జీపీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు వీరే..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ మండలంలో మొత్తం 21 గ్రామపంచాయతీలకు గాను రెండవ విడత ఎన్నికల అధికారులు ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో గ్రామాల వారీగా విజేతలైన వారి వివరాలు ఇలా ఉన్నాయి.... పసరమడ్ల - మిద్దెపాక ప్రియాంక (బీఆర్ఎస్), సిద్దెంకి - మడిపెల్లి సుధాకర్ (బీఆర్ఎస్), ఎర్రగొల్లపహాడ్ - చిర్ర సత్యనారాయణరెడ్డి (కాంగ్రెస్), గోపిరాజుపల్లి - తోటపల్లి రాజేశ్వరి (స్వతంత్ర), ఎల్లంల - దేవునూరి సతీష్ (బీఆర్ఎస్), యశ్వంతాపూర్ - బోళ్ల సంపత్ (బీఆర్ఎస్), పెద్దతండా(ఎం) - గుగులోతు స్వరూప (స్వతంత్ర), వెంకిర్యాల - గొల్లపల్లి అలేఖ్య (బీజేపీ), చౌడారం - కర్ల పద్మ (స్వతంత్ర),



శామీర్‌పేట - గనిపాక వనిత (కాంగ్రెస్ రెబల్), అడవికేశ్వాపూర్ - భూరెడ్డి చైతన్య (బీఆర్ఎస్), చీటకోడూరు -కూకట్ల యాదగిరి (బీఆర్ఎస్), మరిగడి - కె.పరుశరాములు (కాంగ్రెస్), ఓబుల్‌కేశ్వాపూర్ - జనార్దన్‌రెడ్డి (కాంగ్రెస్),



పెద్దపహాడ్ - గద్ద చంద్ర శేఖర్ (బీఆర్ఎస్), పెద్దరాంచర్ల - వల్లాల మల్లేశం (కాంగ్రెస్), పెద్దతండా (వై) - తేజావత్ నర్సింహా (ఏకగ్రీవం), కాగా, పెంబర్తి - చిన్నబోయిన రేఖ రాజు 16ఓట్లతో విజయం సాధించినట్లు తెలుపగా టీఆర్ఎస్ అభ్యర్థిని బాల్దెవిజయ రీకౌంటింగ్ కోరగా రీకౌంటింగ్‌లో కూడా రేఖరాజు విజయం సాధించినట్లు తెలిపారు. ఇంకా కొన్ని గ్రామాల కౌంటింగ్ వివరాలు తెలియాల్సి ఉంది.

## మండలంలో విజేతలైన సర్పంచ్‌ల వివరాలు

**బచ్చన్నపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం 26 గ్రామపంచాయతీలకు రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. కాగా, వీటిలో విజేతలైన సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి.బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్‌నగర్ - గొడుగు రేణుక కమలకర్ (కాంగ్రెస్), ఆలీంపూర్ - పాకాల నాగలక్ష్మీ (బిఆర్ఎస్),బండనాగారం - ఇజ్జగి రాములు (కాంగ్రెస్), బసిరెడ్డిపల్లి - చెప్పాల వజ్రమ్మ (కాంగ్రెస్), బోనకల్లూరు - చిక్కుడు కల్పనకృష్ణ (కాంగ్రెస్), చిన్నరామన్ చర్ల - ఎండి.ఆజాం (బిఆర్ఎస్),దుబ్బకుంటపల్లి - కొంతం చంద్రకళ స్వామి (బిఆర్ఎస్),గంగాపూర్ - జిల్లెల బాస్కర్‌రెడ్డి (బిఆర్ఎస్)గోపాల్‌నగర్ - పెరబోయిన కాళ్యణి పరుశరాములు (బిఆర్ఎస్), ఇటికాలపల్లి - జెరిపోతుల రాజు (కాంగ్రెస్),కట్కూర్ - బల్ల రవీంద్రనాథ్ (బల్ల రవి)(కాంగ్రెస్),కేసిరెడ్డిపల్లి - అర్రె రవి (బిఆర్ఎస్),కొడవటూరు - నీలకవిత మురళి (బిఆర్ఎస్),కొన్నె - కొడురు స్వర్ణలత (బిఆర్ఎస్),లక్ష్మాపూర్ - నూకల కల్పన రాజిరెడ్డి (బిఆర్ఎస్), లింగంపల్లి - మద్దికుంట రాధరెడ్డి (బిఆర్ఎస్), మన్‌సాన్‌పల్లి - గీస సందీప్ (బిజెపి),నాగిరెడ్డిపల్లి - బంగారు రవిందర్ (బిఆర్ఎస్), నక్కవనిగూడెం - పోతుల వెంకటేష్ (బిఆర్ఎస్), నారాయణపురం - పరిదే స్వప్న (కాంగ్రెస్),రామచంద్రపురం - బోందుగుల వినయ్ (ఏకగ్రీవం),సాల్వాపూర్ -మిద్దెల శ్రీధర్‌గౌడ్ (బిఆర్ఎస్)లు సర్పంచ్‌లుగా గెలుపొందారు. కాగా, మండలంలోని బచ్చన్నపేట రీకౌంటింగ్‌తోపాటు మరికొన్ని గ్రామాలైన పడమటికేశ్వాపూర్, పోచన్నపేట, తమ్మడపల్లి గ్రామాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

**తరిగొప్పుల, డిసెంబరు 14 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ తరిగొప్పుల మండలంలో ఆదివారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. మండలంలో మొత్తం 85.48శాతం పోలింగ్ నమోదు కాగా, ఇందులో 15283 మంది ఓటర్లకు గాను 13064 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీమ్‌శర్మ, సిఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వీరంతా పోలింగ్ సరళీ, క్యూలైన్‌లు, బందోబస్తు వంటి అంశాలను పరిశీలించడంతోపాటు పోలీస్, ఎన్నికల సిబ్బందికి పలుసూచనలు సలహాలు అందజేశారు. ఏది ఏమైనప్పటికి మండలంలోని ఏ పోలింగ్ కేంద్రంలో కూడా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో పోలీసులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



## ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్‌గా ఉన్నత విద్యావంతుడు

**రఘునాథపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన చింత నరేష్ ఉస్మానియా యూనివర్సిటీలో సామాజిక సేవలో పీజీ చేసిన స్టూడెంట్‌గా గ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతో మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఉపసర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో తాను వార్డు సభ్యుడుగా గ్రామానికి ఎన్నో సేవలు అందిస్తూనే మరోపక్క హనుమకొండలో ప్రస్తుతం ఓ ప్రైవేటు కాలేజీలో లా డిగ్రీ చేస్తున్నాడు. తన మీద నమ్మకంతో ఉప సర్పంచ్ ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి ప్రతీఒక్కరు కలిసి రావాలని కోరారు.

## భద్రతా పక్షోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హాస్పిటల్ నందు 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఉద్యోగుల్లో భద్రతా అవగాహన, ఆరోగ్య అప్రమత్తత మరియు ప్రమాదాల నివారణ పట్ల బాధ్యతాభావాన్ని మరింత బలోపేతం చేయడమని శ్రీరాం పూర్ ఏరియా ఆర్‌కే-8 డిస్పెన్సరీ, డిప్యూటీ సీఎంవో, కమిటీ కన్వీనర్ డాక్టర్ పి. రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాకుండా జీవన విధానంగా మారాలన్నారు.. ప్రతి ఉద్యోగి పని ప్రదేశంలో భద్రతా నియమాలను కఠినంగా పాటించడంతో పాటు, హెల్మెట్ తదితర భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సంస్థకు అతిపెద్ద బలమని ఆయన తెలిపారు. అనంతరం ఏరియా సింగరేణి కళాకారులు ప్రదర్శించిన మానవ సేవే మాధవ సేవ అనే సందేశాత్మక నాటిక హాజరైన వారిని ఆలోచింపజేయాగ ఈ నాటిక ద్వారా ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యం, హెల్మెట్ వినియోగం అవసరం, రక్తదానం - ప్రాణదానం, అలాగే ఆరోగ్యం మరియు భద్రత పట్ల అవగాహన వంటి అంశాలను అత్యంత ప్రభావవంతంగా ప్రదర్శించారు. తొలుత తనిఖీ బృందం ద్వారా ఏరియా హాస్పిటల్‌ను సమగ్రంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, శుభ్రతా నిర్వహణ మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పి. హరిశంకర్ రావు, డీజీఎం (ఐటీ), కార్పొరేట్, డాక్టర్. పి. శేషగిరి రావు, మణుగూరుఎస్.ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి. డి. వెంకట రామారావు,, ఈ. శ్రీనివాస్, మేకల ఈశ్వర్, వి. మదన్ నాయక్ గారు, డాక్టర్ జ్యోతిర్మయి ఎస్. రమేష్ జి. శివప్రసాద్, డాక్టర్ సురేష్ డాక్టర్. ఇన్నయ్య, డాక్టర్ కే.వెంకట రమణయ్య, ఏరియా హాస్పిటల్ వైద్య, పారా వైద్య సిబ్బంది, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనగామ వార్త

## ఓటుహక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ నాయకులు

**జనగామ టౌన్, డిసెంబరు 14 ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో రెండవ విడతలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటుహక్కును రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి దివ్యరెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ గొండ కృష్ణ రెడ్డి, ముఖ్య గ్రామకాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి తాండ్ర శ్యామల ప్రవీణ్, సీనియర్ నాయకులు గద్ద లక్మణ్,సాదం మధుసూదన్, బనుక సిద్దిరాజ్ యాదవ్,పత్తి నరేందర్, సాదంచిన్న, గద్ద నవీన్, మహేష్, రాజు, ప్రకాశ్, భాను, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామాల వారీగా గెలుపొందిన సర్పంచ్‌లు

**తరిగొప్పుల, డిసెంబరు 14 ప్రభాతవార్త :**



రెండో విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా తరిగొప్పుల మండలంలో 15గ్రామాలకు గాను రెండుస్థానాలు ఏకగ్రీవం కాగా, ఆదివారం 13గ్రామాలకు సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారిలో తరిగొప్పుల సర్పంచ్‌గా అర్జుల జ్యోతి (కాంగ్రెస్), అక్కరాజుపల్లి సర్పంచ్‌గా మంచినీళ్ళ రాజు (బిఆర్ఎస్), పోతారం సర్పంచ్‌గా సుంకు అంజయ్య (కాంగ్రెస్), అబ్దుల్‌నాగారం సర్పంచ్‌గా కావటి సుధాకర్ (కాంగ్రెస్), అంకుశపూర్ సర్పంచ్‌గా బైకని రమ(కాంగ్రెస్), భోజ్యతండా సర్పంచ్ గా లావుడ్య సుగుణ (కాంగ్రెస్), బొంతగట్టు నాగారం సర్పంచ్‌గా కుర్రె మల్లయ్య (స్వతంత్ర), బొత్తలపర్రె సర్పంచ్‌గా భూక్య రవి (బిఆర్ఎస్), జాలుబాయ్ తండా సర్పంచ్‌గా సభవత్ అల్పతి నాయక్(కాంగ్రెస్), మరియపురం సర్పంచ్‌గా యెరువ సుజాత(కాంగ్రెస్), నర్సాపూర్ సర్పంచ్‌గా కొండ్ర తార (కాంగ్రెస్), సోలిపురం సర్పంచ్‌గా దండెం శ్రీనివాస్ (బిఆర్ఎస్), వాచ్య తండా సర్పంచ్‌గా గుగులోత్ లలిత(బిఆర్ఎస్) గెలుపొందారు.

- ఏకగ్రీవ సర్పంచ్‌లు..:మాన్సింగ్ తండా సర్పంచ్ కత్తుల కొమురయ్య (కాంగ్రెస్), కొత్త తండా సర్పంచ్ భూక్య సమ్మయ్య (బిఆర్ఎస్)లు గెలుపొందారు.

## ఎమ్మెల్యే కడియంశ్రీహరిని కలిసిన సర్పంచ్ నీల కర్ణాకర్

**చిల్పూర్, డిసెంబరు 14 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ సర్పంచ్ నీల కర్ణాకర్ ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కడియం శ్రీహరి ఆశీస్సులు తీసుకున్నారు. బుగులు వెంకటేశ్వరస్వామి చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, ఉపసర్పంచ్ మాలోత్ రాజు శ్రీలత, కాంగ్రెస్ సినియర్ నాయకులు కేషిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, పంగ సంబారాజు, రవిబాబు, పిట్టల బాలరాజు, భవాని గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ద్వారానే సాధ్యం

**-చెన్నారావుపేటలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దొంతి**

చెన్నారావుపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త



పల్లెలు తండాలు గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు.బాపునగర్,శంకరం తండా,అమీనాబాద్,ఖాదర్ పేట,జల్లి, ఎల్లయ్య గూడెం,బోజరువు,పాపయ్యపేట,తిమ్మరాయిన్



పహాడ్,లింగగిరి,జోజిపేట, చెన్నారావుపేట, ఉప్పరపల్లి, కోనాపురం, లింగాపురం,అక్కలుచెడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటుందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, పంట రుణాలు మాఫీ, ధాన్యానికి మద్దతు ధర అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ఎంతో మంచిది అన్నారు.తద్వారా గ్రామాల అభివృద్ధి



చెందుతాయి అన్నారు. ఎలాంటి అపోహలకు గురికాకుండా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారి టీతో గెలిపించుకోవాల న్నారు. ఇందుకోసం కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. కాగా నియోజక వర్గంలోని చెన్నారావుపేట గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంచుతామని, త్వరలోనే రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామన్నారు. కాగా ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమానికి మండలంలో అపూర్వ స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండం రామానంద్, మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వీరారెడ్డితోపాటు ఆయా గ్రామాల పార్టీ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిసిపి

నల్లబెల్లి,డిసెంబర్ 14,ప్రభాతవార్త



ఆదివారం జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల సందర్భం గా మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ ఐపీఎస్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.అనంతరం స్థానిక పోలీసులకు వివిధ సూచనలు చేశారు.మండల ప్రజలు ఎన్నికల అధికారులతో పాటు పోలీస్ సిబ్బందికి సహకరించి ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.వీరి వెంట నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, గ్రామీణ సీఐ సాయి రమణ, స్థానిక ఎస్సై వి.గోవర్ధన్‌తో పాటు వివిధ పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన ఎస్సైలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ వైస్ ఎంపీపీ

చెన్నారావుపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ,బిఆర్ఎస్ నాయకులు కంది కృష్ణ రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయనతోపాటు మరికొంతమంది పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థిని నాగలక్ష్మి ప్రతాపరెడ్డి, కుండే సదయ్య, బొంత శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## దుగ్గొండిలో దూసుకుపోయిన కాంగ్రెస్

**-కాంగ్రెస్ 21, బిఆర్ఎస్ 10, ఇండిపెండెంట్ 1 గెలుపు**

దుగ్గొండి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం జరిగిన ఎన్నికలలో దుగ్గొండి మండలంలో కాంగ్రెస్ పార్టీ విజయప్రదంలో దూసుకుపోయింది. మండలంలో 34 గ్రామపంచాయతీలకు గాను నారాయణతండా ఏకగ్రీవం కాగా మిగతా గ్రామాలలో ఎన్నికలు జరిగాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ 20 గ్రామాలలో గెలుపొందగా, బిఆర్ఎస్ పార్టీ 10 గ్రామాలను కైవసం చేసుకుంది. మందపల్లిలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. శివాజీ నగర్, లక్ష్మీపురం, గిర్నిబావి, కేశవాపురం, మల్లంపల్లి, మైసంపల్లి, రాజ్యతండా, బిక్కాజిపల్లి, చలపర్తి, ముద్దునూరు, రేకంపల్లి, చాపలబండ, అడవిరంగాపురం, గుడ్డేలుగులపల్లి, మద్రిపల్లి,









వెంకటాపురం, దేశాయిపల్లి, మహమ్మదాపురం, గుడి మహేశ్వరం, తొగరాయి గ్రామాలు కాంగ్రెస్ గెలవగా తిమ్మంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంఎల్ పార్టీ అభ్యర్థి మోడెం శ్రీలత గెలుపొందారు. ఇదిలా ఉండగా మేజర్ గ్రామపంచాయతీ అయినా నాచినపల్లి గ్రామంలో రాత్రి పొద్దుపోయే వరకు కూడా ఓట్ల లెక్కింపు కొనసాగింది. బిఆర్ఎస్ పార్టీ బొబ్బిరోనిపల్లి, గోపాలపురం, రేబల్లె, దుగ్గొండి, బంధంపల్లి ,చంద్రయ్య పల్లి, మధిర, పీజీ తండా,పోనకల్, నాచినపల్లి, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు.

**నర్సంపేట వార్త**

## వాకర్స్ ఇంటర్నెషనల్ సెక్రెటరీ జనరల్ ఐజాక్‌కు నివాళి

నర్సంపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త



ఇటీవల మరణించిన వాకర్స్ ఇంటర్నెషనల్ సెక్రెటరీ జనరల్ ఐజాక్‌కి వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హైమద్,ప్రధాన కార్యదర్శి ఆడేపు సదానందం,కోశాధికారి సంకినేని కృష్ణ,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

**-ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది**

చెన్నారావుపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త



ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆదివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఉప్పరపల్లి, లింగాపురం, కోనాపురం, అక్కల్చెడ,చెన్నారావుపేట, తిమ్మరాయిని పహాడ్, పాపయ్యపేట, బోజర్వు,లింగగిరి,ఎల్లాయిగూడెం, బాపునగర్, శంకరం తండా, అమీనాబాద్, ఖాదర్పేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఆయా గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కావడం లేదన్నారు.మాయమాటలతో అధికారంలోకి వచ్చారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం జరిగిందన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజలకు పథకాలు అందించిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. చెన్నారావుపేట మండలంలో తన హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు.అంతే తప్ప ఏ మండలానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉన్న చేసింది ఏమీ లేదన్నారు.పథకాలు నిధులు మంజూరు చేస్తే తామే చేశానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.పల్లె దావకానాలు, రైతు వేదికలు, సిసి రోడ్లు, గోదాములు



వంటివి ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్యకర్తలు నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకత మొదలైంది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, తోటి శ్రీనివాస్, కంది కృష్ణ చైతన్య రెడ్డి తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్యాలలో ప్రశాంతంగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

## 84.86 శాతం పోలింగ్

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

**చిట్యాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

మండలంలో రెండో విడత లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి .మండలంలో 26 గ్రామపంచా యతీలు ఉండగా ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయిన విషయం తెలిసిందే. మిగతా 21 గ్రామ పంచాయతీలలో పోలింగ్ నిర్వహించారు. మండలంలో మొత్తం 30698 ఓటర్ల గాను 14978మంది పురుషులు, 15828 మంది మహిళల ఓటర్లు ఉన్నారు. ట్రాంజెండర్లు ఇద్దరూ ఉన్నారు . ఆదివారం జరిగిన పోలింగ్ లో 23,871 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధు లకు వీల్ చైర్ లను ఏర్పాటు చేశారు అన్ని గ్రామాలలో కొత్త గా ఓటర్ నమోదైన యువతి, యువ కులు తమ ఓటు హ క్కును తొలిసారి వినియో గిం చుకున్నారు. మండలంలోని గిద్దేముత్తారం పాఠశాలలో జరిగిన ఎన్నికల తీరును జిల్లా ఎ స్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా ఎన్నికల ఇన్చార్జి అధికారి సునీంద్ర రెడ్డి ఆ దనపు కలెక్టర్ విజయలక్ష్మి శ్ర పరిశీలించారు. మండలంలోని జడల్ పేట, చిట్యాలలో జిల్లా ఎన్నికల పరిశీలకులు పనింద్ర రెడ్డి, ఆర్డీవో రవి పరిశీలించి పో లింగ్ సరళిని ఎంపీడీవో జయ శ్రీ ,తహసిల్దార్ ఇమామ్ బాబాబా షేక్ అడిగి తెలుసుకున్నా రు. మండలంలోని గుంటూరు పల్లి ,కైలాపూర్, గోపాల్ పూర్ గ్రామాలలో పాఠశాలలో ఆవరణలో బయటనే పో లింగ్ నిర్వహించారు. పోలింగ్ సందర్భంగా మండలంలోని 21 గ్రామ పంచాయతీలో ఇన్ చా ర్జ్ డిఎస్పి నారాయణ నాయ క్ ఆధ్వర్యంలో సిఐ మల్లే ష్ లు, ఎస్సై శ్రావణ్ కు మార్ ఇతర మండలాల నుంచి వచ్చిన సిఐలు ఎస్సైల పర్యవే క్షణలో సుమారు 200 మంది పోలీస్ సిబ్బంది తో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా మండలంలో పోలింగ్ ప్రశాం తంగా జరిగింది. మండ లంలో 84.86 శాతం పోలింగ్ నమోదైన ట్లు ఎన్నికల అధికారులు తెలి పారు. మండలంలో 21 గ్రామపంచాయతీలకు గాను 76 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో నిలిచారని పేర్కొన్నారు 218 వార్డు సభ్యులకు గాను 52 మంది వాడు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అధికారులు తెలిపారు.,166 మంది వార్డు సభ్యులకు 457 మంది పోటీ పడినట్లు చెప్పారు. వివిధ కేటగిరీలకు చెందిన 166 మంది మహిళల, పురుషులు గెలుపొందినట్లు అధికారులు వెల్లడించారు. ఆదివారం జరిగిన పోలింగ్ కేంద్రాలకు ఉదయాన్నే ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిరుమలాపురం గ్రామంలో 109 సంవత్సరాల వృద్ధురాలు నాగిరెడ్డి కొమరమ్మ తన ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడారు. మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సజావుగా సాగడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.






# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

**నల్లబెల్లి,డిసెంబర్ 14, ప్రభాతవార్త**

రెండో విడత స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని ఏడో వార్డులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ కేంద్రం వద్ద రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన సెల్ఫీ ఫోటో ఫ్రేమ్ వద్ద పెద్ది దంపతులు ఫోటో ఫోజు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని ఓటు హక్కు అనేది ఎంతో విలువైనది అని ఆ ఓటు హక్కు ద్వారా ప్రజలు తమకు నచ్చిన వ్యక్తులను ఓటు హక్కు ద్వారా ఎంపిక చేసుకోవచ్చున్నారు.అనంతరం పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.



# పంచాయతీ పోరులో కాంగ్రెస్ పార్టీ హవా

## సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థులు వీరే

## మండల వ్యాప్తంగా 88. 72 శాతం పోలింగ్

**టేకుమట్ల డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారం జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 14 మంది అభ్యర్థులు గెలుపొందారు. బి ఆర్ఎస్ ఐదుగురు సర్పంచులు, బిజెపి ఒకరు, స్వతంత్ర అభ్యర్థులు ఐదుగురు సర్పంచులుగా గెలుపొందారు. ఆరేపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థి కుర్రే మల్లయ్య. అంకుశాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి కారుపాకల సునీత, సోమనపల్లి సర్పంచిగా బి ఆర్ఎస్ అభ్యర్థి రామ ఉమా దేవేందర్, సుబ్బక్క పల్లి గ్రామ సర్పంచ్ గా బిజెపి అభ్యర్థి బొడ్డు రాజేందర్, టేకుమట్ల సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాట్ల శ్రీనివాస్, రామకృష్ణాపూర్ (టి ) గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ అభ్యర్థి గునిగంటి రజిని మహేందర్, ఆసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి జక్కుల కుమార్, పంగిడిపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంధం సారయ్య, పెద్దంపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వ్యాసన వేణి శ్రీలేఖ ( ఏకగ్రీవం), వెలిశాల గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డు తిరుపతి( ఏకగ్రీవం ) రామకృష్ణాపూర్ (వి ) గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాంపల్లి వీరేశం, గర్మిళ్లపల్లి సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పచ్చిక దిలీప్ రెడ్డి, రాఘవపూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంబాల కిరణ్, వెంకట్రావుపల్లి (బి ) సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెరుమాళ్ల చంద్రకళ మొగిలి, బుర్నపల్లి గ్రామ సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థి నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ద్వారక పేట గ్రామ సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థి చలకాని కళ, కుందన పల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం సాంబయ్య గౌడ్, ఏం పేడు గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇసంపెల్లి హారిక, వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూర వెంకట రాజిరెడ్డి, బండపల్లి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మ్యాకల లత, దుబ్యా ల గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంగి అంజలి, మందలూరిపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారం రచన, రాఘవ రెడ్డి పేట గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగ మమత, కలికోటపల్లి గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ అభ్యర్థి పిట్టల భాగ్యలక్ష్మి శ్ర, గుమ్మడవల్లి గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్ల వెంకట రమణా రెడ్డి లు గెలుపొందారు. కాగా మండల వ్యాప్తంగా 20,877 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 1038 8, స్త్రీలు 10539, ఉండగా 9282 మంది పురుషులు, 9240 స్త్రీలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఎన్నికలు ముగిసే వరకు 88. 72 శాతం ఓట్లు నమోదయ్యాయి. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, శాంతియుత వాతావరణంలో ఎన్నికల సజావుగా నిర్వహణకు మండల వ్యాప్తంగా భారీ బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహణ ముగిసింది. ఎన్నికల విధుల్లో భాగంగా స్థానిక ఎస్ ఐ దాసరి సుధాకర్ సమస్యాత్మక గ్రామాలలో పర్యటించారు.



























## మానవత్వం చూపిన నోడల్ అధికారి రాజ్‌కుమార్‌జాదవ్

గార్ల, డిసెంబర్14, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలిసి ఓటు వేయడానికి వచ్చి పోలింగ్ కేంద్రం వద్ద నడువలేక ఇబ్బంది పడుతున్న వృద్ధులకు నోడల్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ వీల్‌చైర్‌లో వారి కేంద్రంలోకి తీసుకెళ్లి ఓటు వేయించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా స్థానిక గార్ల జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులను వీల్ చైర్‌లో తీసుకెళ్లి ఓటు వేయించి తిరిగి ఆటో ఎక్కించారు. ఈ సంఘటన అక్కడున్న ప్రజలు, అధికారుల మనసులను ఆకట్టుకోగా ఆ వైద్యాధికారి మాత్రం నిత్యం అనేక ప్రజా సేవ కార్యక్రమాల్లో నిమగ్నమవడం గమనార్హం. ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

## కొత్తపేట సర్పంచ్‌గా భూక్య ప్రవీణ్‌నాయక్ విజయం

బయ్యారం, డిసెంబర్14, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కొత్తపేట మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా భూక్య ప్రవీణ్‌నాయక్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంతో పాటు గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం, టిడిపి పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య ప్రవీణ్‌నాయక్ సమీప ప్రత్యర్థి మాలోతు ప్రవీణ్ పై 74ఆధిక్యంతో గెలుపొందారు. ప్రధానంగా గ్రామంలో మిగిలిపోయిన అంతర్గత రోడ్ల నిర్మాణాలు, వీదిలైట్ల ఏర్పాటు, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతామన్నారు. పారదర్శకంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. తన విజయం కోసం ఆహోరాత్రులు శ్రమించి కష్టపడ్డ ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటానన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించిన సీపీఐ, సీపీఎం, టిడిపి నాయకులకు, ఆయా కుల సంఘాల నేతలకు, ప్రజలకు ప్రవీణ్‌నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నగూడూరులో కాంగ్రెస్‌దే పైచేయి

చిన్నగూడూరు, డిసెంబర్14, ప్రభాతవార్త:

రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చిన్నగూడూరు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకొని పైచేయిగా నిలిచింది. చిన్నగూడూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బత్తెం రమేష్, గుండంరాజుపల్లి గునిగంటి కమలాకర్ కాంగ్రెస్, వగిడిపల్లిలో సుగుణమ్మబిక్కు కాంగ్రెస్, జయ్యారంలో ఈశ్వర్‌ప్రసాద్ కాంగ్రెస్, విస్సంపల్లిలో కరుణ కాంగ్రెస్, తుమ్మలచెరువు తండాలో గుగులోతు స్వప్న కాంగ్రెస్, ఉగ్గంపల్లిలో ఆయూబ్‌పాషా బిఆర్ఎస్, మన్నెగూడెంలో మెట్టు సైదులు బిఆర్ఎస్, మంచ్యతండాలో ధర్మసోత్ విజయ బిఆర్ఎస్ సర్పంచ్‌లుగా విజయం సాధించారు.

## కొమ్ముగూడెంలో కొడలును చంపిన భర్త,అత్తమామ

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్14, ప్రభాతవార్త:

భర్త, అత్త,మామ, మరిది కలిసి కొడలును చంపిన విషాదకర సంఘటన ఆదివారం మహబూబాబాద్ మండలంలోని కొమ్ముగూడెంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన స్వప్నను భర్త, అత్తమామ, మరిది కలసి గొంతు నులిమి చంపినట్లు తెలుపుతున్నారు. హత్య అనంతరం అత్తింటివారు పరారైయ్యారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వప్న మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఓటు వేసిన ఎమ్మెల్యే

చుంచుపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

జిల్లాలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో ఏడవ వార్డు బూతు లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలతో కలిసి క్యూ లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## పోలింగ్ ప్రశాంతం

### ఏడు మండలాల్లో 74.39 శాతం పోలింగ్

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీలు

కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం నిర్వహించిన రెండవ విడత ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, ఈ ప్రాంత ప్రజలు ఒక పండుగ వాతావరణం పల్లెల్లో వెదజల్లింది. జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలు, కట్టుదిట్టమైన భద్రత, సమర్థవంతమైన నిర్వహణతో ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగింది. ఈ రెండవ విడత ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,62,323 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫలితంగా మొత్తం పోలింగ్ శాతం 74.39 శాతంగా నమోదైంది. ఇది ప్రజల్లో ఎన్నికల పట్ల ఉన్న అవగాహన, ఆసక్తిని స్పష్టంగా కనబడుతుంది. పురుష ఓటర్లు 80,037 మంది, కాగామహిళా ఓటర్లు 82,284 మంది, ఇతరులు ఇద్దరు ఉన్నారు. మహిళా ఓటర్లు పురుషుల కంటే స్వల్పంగా ఎక్కువ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం గమనార్హం. ఇది జిల్లాలో మహిళల రాజకీయ చైతన్యం పెరిగింది అనుకోవచ్చు. ఈ ఎన్నికలు మండలాల వారీగా పోలింగ్ శాతాలను పరిశీలిస్తే, చాలా మండలాల్లో 85 శాతం పైగా ఓటింగ్ నమోదు కావడం విశేషం.అన్నపురెడ్డిపల్లి మండలంలో 85. శాతం , అశ్వరావుపేట మండలంలో 87.86 శాతం,చండ్రుగొండ మండలంలో 85.93 శాతం, చుంచుపల్లి మండలంలో 66.19 శాతం,దమ్మపేట మండలం: 85.73 శాతం,ములకలపల్లి మండలంలో 86.59 శాతం,పాల్వంచ మండలంలో: 86.58 శాతం, ఓట్లు నమోదు అయినవి. అశ్వరావుపేట మండలం అత్యధికంగా 87.85 శాతం పోలింగ్ నమోదు చేసుకోగా, చుంచుపల్లి మండలంలో పోలింగ్ శాతం 66.19గా నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల భారీ రద్దీగా కనిపించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దివ్యాంగుల కోసం ర్యాంపులు, వృద్ధుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం పట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపారు. కొన్నిచోట్ల యువత తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోవడం ఎన్నికల ఉత్సాహాన్ని మరింత పెంచింది. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీలు... ఎన్నికల నిర్వహణలో సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... "రెండవ విడత ఎన్నికలు పూర్తిగా ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిశాయని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏడు మండలాల్లో మండలాల వారీగా అధిక ఓట్లు పోలింగ్ నమోదు కావడం ప్రజాస్వామ్యానికి మంచి సంకేతం" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏడు మండలాల్లో 74.39 శాతం పోలింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మధ్యాహ్నం 1.00 గంటల వరకు జిల్లాలో మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉండగా, 1,13,064 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అన్నపురెడ్డిపల్లి 85.26 శాతం, అశ్వరావుపేట 75.09 శాతం, చండ్రుగొండ 85.79 శాతం, చుంచుపల్లి 54.39 శాతం, దమ్మపేట 84.27 శాతం, ములకలపల్లి 74.26 శాతం, పాల్వంచ 69.62 శాతం కలిపి మొత్తం 74.39 శాతం పోలింగ్ నమోదైంది.

## బెల్లంకొండ భద్రయ్య మృతదేహం వద్ద కాంగ్రెస్ నేతలు నివాళి

జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:

మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామానికి చెందిన రైతు బెల్లంకొండ భద్రయ్య ఆదివారం కన్నుమూశారు. ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, ఎల్లంకి పుల్లయ్య, సాయిల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, చెరుకుమళ్ల రాము, నాగేశ్వరరావు పలువురు పాల్గొని నివాళులర్పించారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎన్నికల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్14, ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల సందర్భంగా విధుల్లో పాల్గొనే సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు సతీష్‌రెడ్డి, శ్రీధర్, మురళీకృష్ణ, యాకుబ్, బలాష్టి రమేష్, విష్ణువర్దన్‌రెడ్డి, భాస్కర్, దేవేంద్రరాజు డిమాండ్ చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ సిబ్బంది ఎన్నికల విధులను పూర్తిచేసుకొని ఇంటికి చేరుకునేసరికి అర్ధరాత్రి అవుతుందని దీంతో అనేక మంది అనారోగ్యానికి గురై ఎన్నికల విధుల్లో ఉత్సాహంగా పాల్గొనలేక పోతున్నారన్నారు. మహిళా ఉద్యోగుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు ఎన్నికల సిబ్బందికి ఎన్నికలు పూర్తి అయిన మరుసటి రోజు ఓడి ఇవ్వాలని కొరినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మూడు రోజుల్లో విధులు నిర్వహించే వారికి ఇతర జిల్లాలో ఓడి సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని మహబూబాబాద్‌లో కూడా ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రెమ్యునరేషన్ ఎన్నికల కమిషన్ సిఫారసు మేరకు చెల్లించాలని రిజర్వ్‌లో పడిన, ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన గ్రామపంచాయతీలకు నియమించబడిన సిబ్బందికి రెమ్యునరేషన్ చెల్లించాలని, చెల్లించకుండా పంపడం సరైంది కాదన్నారు. తిరుగు ప్రయాణానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి రవాణా సౌకర్యం కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడి

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఆర్టీసీ డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడికి పాల్పడిన సంఘటన ఆదివారం బస్టాండ్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బస్ డ్రైవర్ సుధాకర్ ఇల్లందు ట్రిప్ పూర్తిచేసుకొని బస్టాండ్‌లో ఇల్లందు పాయింట్ వద్ద బస్సు ఆపి దిగి బస్ వెనుకవైపు వస్తుండగా అదేసమయంలో బస్టాండ్‌లోకి వచ్చిన టి.జి 26టి3120నెంబరు గల ఆటో డ్రైవర్ ఎం.డి షన్ను డ్రైవర్‌ను వెనుక నుండి ఢీకొట్టాడు. దీంతో ఆటో డ్రైవర్‌ను ప్రశ్నించగా ఆర్టీసీ డ్రైవర్‌పై దాడికి పాల్పడ్డాడు. స్థానికులు 100కు డయల్ చేయగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆటో డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లగా ఆర్టీసీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు.

## లెక్కింపు కేంద్రాలను సందర్శించిన అధనపు కలెక్టర్

గార్ల, డిసెంబర్14, ప్రభాతవార్త:

రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలకేంద్రంలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆదివారం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో సందర్శించి పరిశీలించారు. మండలంలో జరిగిన 19పంచాయతీ ఎన్నికల్లో 82.02శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 170పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా 393మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించారు. పోలింగ్ సరళిని జనరల్ అబ్జర్వర్ మధుకర్‌బాబు, ప్రత్యేక అధికారి మరియన్న, తహశీల్దారు శారధ, ఎంపిడివో మంగమ్మ లతో కలసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేసి గార్ల,బయ్యారం సీఐ రవికుమార్, గార్ల ఎస్సై సాయికుమార్‌లు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా డిఎస్పీ తిరుపతిరావు బందోబస్తును పరిశీలించారు. రెండవ విడుత ఎన్నికలు ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి.



## రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన

కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఆదివారం అసుబాక, తిరుమలకుంట, రెడ్డిగూడెం, వినాయకాపురం గ్రామపంచాయతీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పించిన వసతులు, పోలింగ్ సిబ్బంది నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ ప్రశాంతంగా నిర్వహిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అర్హుడైన ఓటరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు భద్రతతో తరలించాలని అధికారులను ఆదేశించారు.

## బాతుల పెంపకాన్ని పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



జిల్లాలోని అశ్వరావుపేట మండలంలో పంచాయతీ ఎన్నికల పరిశీలనలో భాగంగా పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గమధ్యంలో పొలాల వద్ద బాతులను మేపుతున్న కాపరి వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా బాతుల పెంపకం విధానం, వాటికి అందిస్తున్న ఆహారం, సంరక్షణ పద్ధతులు, వ్యాధుల నివారణ, మార్కెట్‌లో లభించే ధరలు, ఆదాయ సాధన అవకాశాలపై ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాతుల పెంపకం తక్కువ ఖర్చుతో నిర్వహించగల ఉపాధి కార్యక్రమమని, రైతులు, పశుపాలకులకు అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ దమ్మపేట, అశ్వరావుపేట మండలాల్లోని అచ్చుతాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కల్పించిన వసతులను సమగ్రంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియలో అత్యంత కీలకమైన అంశమైన బ్యాలెట్ పేపర్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు సక్రమంగా ముద్రించబడి ఉన్నాయా, అభ్యర్థుల పేర్లు, చిహ్నాలు స్పష్టంగా ఉన్నాయా, బ్యాలెట్ పేపర్ల సంఖ్య సరిపోతుందా అనే అంశాలను ఆయన జాగ్రత్తగా తనిఖీ చేశారు. బ్యాలెట్ పేపర్ల భద్రత, సరైన పంపిణీ, వినియోగానంతరం వాటిని సీల్ చేసి భద్రపరిచే విధానాలపై పోలింగ్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే పోలింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను అత్యంత భద్రతతో కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని, ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లందరికీ ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించేలా క్యూల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని, వృద్ధులు, దివ్యాంగులు, మహిళా ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



జిల్లాలోని ఏడు మండలాల్లో ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన రెండవ విడత పోలింగ్ నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. చుంచుపల్లి



మండలం రుద్రంపూర్, గౌతమ్ పూర్, చుంచుపల్లి తండా, బాబు క్యాంప్, రామాంజనేయ కాలనీ, పాల్వంచ మండలం రంగాపురం, కేశవాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

## రేపు ఉమ్మడి జిల్లాల బాక్సింగ్ టీమ్స్ ఎంపి బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేట్ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర సీనియర్స్ పురుషుల, మహిళల పోటీలలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సీనియర్స్ పురుషుల, మహిళల బాక్సింగ్ టీమ్ లను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్, న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. ఆదివారం జిల్లా బాక్సింగ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కామేష్ మాట్లాడుతూ... తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సీనియర్ పురుషులు 47కేజీల నుండి 90ప్లస్ కేజీల వరకు 10 విభాగాల్లో, మహిళల 45 కేజీల నుండి 80ప్లస్ కేజీల వరకు 9 విభాగాల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున అర్హత కలిగిన బాక్సర్లు ఈనెల 16వ తేదీన ఉదయం 8గంటల లోపు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో రెండు జిల్లాల బాక్సింగ్ క్రీడాకారులు వయస్సు నిర్ధారణ ధ్రువపత్రం తీసుకుని హాజరు కావాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ 9885442131, ఖమ్మం జిల్లా వివరాలకు మాలోత్ రాజా 9949083202 కు సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాగుల రవికుమార్, గజ్జెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రజల ఋణం తీర్చుకుంటా : ఉప సర్పంచ్

నెల్లికుదురు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామ అభివృద్ధిలో ఉప సర్పంచుగా నేను, సర్పంచ్ తో కలిసి గ్రామాభివృద్ధికి పాటుపడ్తానని నైనాల గ్రామ నూతన ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఖ్రప్రభాతవార్త!!రత్‌తో మాట్లాడుతూ... తనను 10వ వార్డు సభ్యులుగా గెలిపించి, ఉపసర్పంచ్ గా అవకాశం కల్పించిన వార్డు సభ్యుల ఋణం తీర్చుకునేందుకు తన స్వంత ఖర్చులతో తాగు నీటికోసం చిర్ర. లింగయ్య, పెరుమాండ్ల యాకయ్య, నలమాస సుజాత స్మారకార్థంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి ముందు బోర్ వేయడం, సమృద్ధిగా నీరు పడటంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. మున్ముందు గ్రామాభివృద్ధి చేసి ప్రజలకు సేవకుడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నైనాల గ్రామ సర్పంచ్ యాసం సంధ్య రమేష్ వార్డు సభ్యులు, వార్డు ప్రజలు మరియు యూత్ నాయకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## దాతల సహకారంతో అనాధకు దశదిన కర్మ

నెల్లికుదురు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లికి వెళ్ళు దారిలో ఊరికి చివరలో రోడ్డుపై చిన్నపాటి గుడిసె వేసుకొని దశాబ్ద కాలంగా దారిలో వెళ్లే వారికి తలలో నాలుకగా మెదులుతూ జీవనం కొనసాగించి ఇటీవల పిచ్చి లక్ష్మీ మృతి చెందటంతో ఆమె అనాథ కాదు, మేమున్నామంటూ ముందుకు వచ్చిన దాతల సహాయ సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆదివారంపిచ్చి లక్ష్మీ దశ దినకర్మను ఏ బంధుత్వం లేని బంధమైన నిలిచావు, ఏ జన్మ రుణము మా మధ్య బతికావు దారి వెంట పోయే ప్రతి ఒక్కరిని మందలించే మనసున్న మహారాణివి అందరి ఇంటికి ఆడ బిడ్డవై అదృష్ట లక్ష్మి ఏ కల్మషం లేని కరణమూర్తి నీ జీవితం నీ జీవితం నీ జీవితం ముక్కోటి దేవతలను ప్రార్థిస్తూ స్వర్గస్తులైన మీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ దశదినకర్మ లో దాదాపు 300 మందికి సహ భక్తి భోజనం వడ్డించినట్లు మాజీ ఎంపీపీ పులి నర్సయ్య, వార్డు సభ్యులు బరిగల సమ్మయ్య, బత్తిని మల్లయ్య, సేరు మహేష్, విరగాని శీను, మద్ది యాకయ్య, దాసరి ఉప్పలయ్య తమ వంతుగా చేసిన సహకారంతోపాటు దాతలు అందజేసిన సహకారంతో దశదిన కర్మను చేసినట్లు తెలిపారు. అనాధకు అంతక్రియలు, దశదిన కర్మ కు సహకరించిన దాతలను పలువురు అభినందిస్తున్నారు.



# ప్రశాంతంగా కొనసాగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్.



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**
పచ్చని మొక్కలు, పూల తోరణాలు, రంగుల ముగ్గులు, కొబ్బరి మట్టలతో, స్వాగత తోరణాల మధ్య ఓటర్లకు పూల మొక్కలతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హనుమంతరావు స్వాగతం పలికారు.ఓటు హక్కు వినియోగించుకున్న 102 సంవత్సరాల మణెమ్మ అనే వృద్ధురాలికి పూల మొక్కతో స్వాగతం పలికిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు.రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి మండలంలో పర్యావరణహిత, గ్రీన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రీన్ మోడల్,ఆదర్శ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు విశేష ఉత్సాహంతో పాల్గొన్నారన్నారు.ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బాగంగా రెండవ విడత జరుగుతున్న పోలింగ్ సరళని పోచంపల్లి మండలం లోని జలాల్పూర్ గ్రామంలో ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని, బీబీనగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని, భువనగిరి మండలం అనంతారం ఆదర్శన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఓటర్లు ఓటు వేసేందుకు చేసిన ఏర్పాట్లను, పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఉదయం 7 గంటల నుంచి ఓటర్లు ప్రశాంతంగా ఆహ్లాదకరమైన, పర్యావరణ హితమైన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారన్నారు. గ్రామాలలో ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని కలెక్టర్ వెల్లడించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ల సంఖ్య, పోలింగ్ శాతాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. మధ్యాహ్నం 1 గంట తర్వాత లోనికి ఎవ్వరిని అనుమతించకుండా క్యూ లైన్ లో ఉన్న ఓటర్లకు మాత్రమే అవకాశం కల్పించమన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియను సంబంధిత అధికారులు జాగ్రత్తగా చేపట్టారు.పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు అవస్థకు గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కౌంటింగ్ కేంద్రాల ముందు ఓట్లు లెక్కించే సమయంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హోరా హోరిగా సాగిన ప్రచారం

**యాదాద్రి జిల్లాలో 91.72 శాతం పోలింగ్**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 గ్రామపంచాయతీలు, 891 వార్డు స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం**

**542 సర్పంచ్ స్థానాలకు ,44 87 వార్డు స్థానాలకు ఆదివారం పోలింగ్**

**స్వగ్రామాల్లో ఓటేసిన ప్రజా ప్రతినిధులుప్రశాంతంగా ముగిసిన రెండో విడత పోలింగ్**

**ఊపిరి పీల్చుకున్న ఎన్నికల అధికారులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
హోరాహోరీగా సాగిన రెండో విడత సాగిన పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపు పర్వానికి ఉత్కంఠకు తెరపడింది. జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పోటెత్తడంతో పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 91.72 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. ఇది గత ఎన్నికలతో పోలిస్తే పెరుగుదలగా అధికారులు అంచనా వేస్తున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల ముందు నుంచే రాజకీయ సమీకరణలు స్పష్టంగా కనిపించాయి.71గ్రామపంచాయతీలు, 891 వార్డు స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం కావడం స్థానిక రాజకీయాల్లో పార్టీ సమీకరణల ప్రభావాన్ని చూపిస్తోంది. మిగిలిన స్థానాల కోసం ఆదివారం 542 సర్పంచ్ స్థానాలు, 4,487 వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించారు.పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుంచే మహిళలు, యువత, వృద్ధులు క్యూల్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం తరువాత పోలింగ్ ఊపందుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, స్థానిక నాయకత్వం అంశాలే ప్రధానంగా ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు.పలుచోట్ల ప్రజా ప్రతినిధులు తమ స్వగ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు ఓటేసిన దృశ్యాలుస్థానికంగాచర్చనీయాంశమయ్యాయి. ఇది ఓటర్లలో పాల్గొనాలనే ఉత్సాహాన్ని మరింత పెంచినట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు.ఎన్నికల నిర్వహణలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షి ంచారు. ఎక్కడా పెద్దగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకపోవడంతో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.రాజకీయంగా చూస్తే, ఈ ఎన్నికలు పార్టీలకు మాత్రమే కాకుండా వ్యక్తిగత అభ్యర్థుల ప్రతిష్ఠకు కూడా పరీక్షగా మారాయి. ఒకే గ్రామంలో సర్పంచ్ ఒక పార్టీకి, ఉపసర్పంచ్ మరో పార్టీకి వచ్చే పరిస్థితులు ఏర్పడతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫలితాలు వెలువడిన తర్వాత గ్రామీణ రాజకీయాల్లో కొత్త సమీకరణలు స్పష్టమయ్యే అవకాశముంది.మొత్తంగా, అధిక పోలింగ్ శాతం ప్రజాస్వామ్యంపై గ్రామీణ ఓటర్ల విశ్వాసాన్ని చాటుతోంది. ఫలితాలపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, ఓటర్ల తీర్పు ఎటువైపు మొగ్గు చూపిందన్నది తేలాల్సి ఉంది.

**ఆదివారం జరిగిన పోలింగ్ వివరాలు ఇలా..**

ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 140 గ్రామపంచాయతీలకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది అందులో పోచంపల్లి మండలంలో 21గ్రామ పంచాయతీలకు , ముత్తా తొందర రెండు వార్డు స్థానాల గాను 26,921 మంది ఓటర్ల గాను 256 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే భువనగిరి మండలంలో 34 గ్రామపంచాయతీలో అందులో ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రం కాగా 33 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి అదే 294 స్థానాలకు కూడా ఆదివారం ఎన్నికలు జరిగాయి 38 30 ఆరు మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా 35 65 7 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే బీబీనగర్ మండలంలో 34 గ్రామ పంచాయతీల గాను మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 31 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి .అలాగే 284 వార్డు స్థానాలకు ఎన్నికల జరిగాయి. ఈ మండలంలో 4115 4 ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా 37 605 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీల గాను అందులో ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. 232 వార్డు స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి .ఈ మండలంలో 43904 మంది ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా 39769 మంది ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకున్నారు .అదే వలిగొండ మండలంలో 37 గ్రామ పంచాయతీలకు గాను 37 గ్రామ పంచాయతీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా వాటి పరిధిలోని 330 వార్డులకు ఎన్నికలు జరిగాయి. 52431 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా 47840 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఐదు మండలాల్లో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 613 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయితే అందులో 71 గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన542గ్రామపంచాయతీలకు ఆదివారం ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉమ్మడి జిల్లాలో 5378 వార్డు స్థానాలు ఉండగా అందులో 891 వార్డు స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఆదివారం 4487 వార్డు స్థానాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇది ఇలా ఉంటే నల్గొండ జిల్లాలో రెండో విడత 282 గ్రామపంచాయతీలకు నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో 38 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి .2418 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా అందులో 554 వార్డులు ఏకేగ్రహం కాగా ఆదివారం 1864 వార్డులకు ఎన్నికలు జరిగాయి .అదే సూర్యాపేట జిల్లాలో 181గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదలయితే అందులో 23 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి .మిగిలిన 158 గ్రామ పంచాయతీలకు ఆదివారం పోలింగ్ జరిగింది .1332 వార్డు స్థానాలకు 166 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి మిగిలిన 14 62 వార్డు స్థానాలకు ఆదివారం పోలింగ్ జరిగింది .యాదాద్రి భువనగిరి జిల్లాలో 150 గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేస్తేఅందులో10గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 14గ్రామపంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి .అదే 1628 వార్డు స్థానాలకు నోటిఫికేషన్ విడుదలయితే అందులో ఇప్పటికే 171 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా 1161 వార్డు స్థానాలకు ఆదివారం పోలింగ్ జరిగింది.

# తాజ్ పూర్ సర్పంచ్ గా ర్యాకల సంతోష శ్రీనివాస్ ఘనవిజయం



**భువనగిరి రూరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ అభ్యర్థి ర్యాఖల సంతోష శ్రీనివాస్ సమీప అభ్యర్థి ఒరుగంటి ఆంజనేయులుపై 651 ఓట్ల మెజార్టీతో గణ విజయం సాధించారు. మొత్తం1069 ఓట్లు పోలు కాగా 854 ఓట్లు సాధించి చరిత్రలో కని విని ఎరగని విజయం సాధించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసినందుకు తగిన గుర్తింపు ఇచ్చిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వలిగొండ మండలంలో గెలుపొందిన సర్పంచులు

**వలిగొండ డిసెంబర్ 14 ప్రభాతవార్త**
:వలిగొండ మండలంలో 37 గ్రామపంచాయతీలకు గాను ఆదివారం జరిగిన రెండవ విడత ఎన్నికల్లో రాత్రి వరకు జరిగిన ఓట్ల లెక్కింపులో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు 1). అక్కంపల్లి దేసిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ( కాంగ్రెస్)2). నరసయ్య గూడెం పసల జ్యోతి విజయానంద్ ( కాంగ్రెస్)3). చిత్తాపురం వల్లమాల మానస రాములు( కాంగ్రెస్)4). ముద్దాపురం సామ రాంరెడ్డి ( కాంగ్రెస్)5). పహిల్వాన్ పురం బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి( కాంగ్రెస్)6). కంచనపల్లి రేసు బుచ్చిరెడ్డి ( కాంగ్రెస్)7). గోకార నూతి ఇందిర రమేష్ ( కాంగ్రెస్)8). వేములకొండ ఏర్పుల వెంకటేశం ( కాంగ్రెస్)9). మాందాపురం దంతూరి యాదమ్మ అంజయ్య( కాంగ్రెస్)10). టేకుల సోమారం పడమటి మమత నరేందర్ రెడ్డి ( బి ఆర్ఎస్)11). రెడ్ల రేపాక దేశ బోయిన బాలస్వామి యాదవ్ ( కాంగ్రెస్)12). గోల్లపల్లి చిన్నంశెట్టి రాణి మధు( కాంగ్రెస్)13). వెంకటాపురం కర్నా కంటి కమలమ్మ యాదయ్య యాదవ్( బిఆర్ఎస్ )14). నా తాళ్ల గూడెం మోటే జంగమ్మ లింగస్వామి ( బిఆర్ఎస్)15). లింగరాజు పల్లి !! బొడిగె లింగస్వామి ( బిఆర్ఎస్)16). నాగారం ఎండి సాలేహా సలీం ( బిఆర్ఎస్ )17). గుర్నాథ్ పల్లి ఆవుల నరసింహ( బిఆర్ఎస్)18). జాలు కాలువ మద్దెల మంజుల సందీప్ ( బిఆర్ఎస్)19). కెర్చి పల్లి మద్దెల మంజుల నాగరాజు( బిఆర్ ఎస్ )20). లోతుకుంట గండు రాములు( బిఆర్ఎస్)21). వర్కట్పల్లి సోలిపురం రమణమ్మ జనార్దన్ రెడ్డి ( బి ఆర్ఎస్ )22). నర్సాపురం కావట్టి ఉప్పలయ్య ( బిఆర్ఎస్)23). సంగం తాడూరి లలిత లింగస్వామి ( బి ఆర్ఎస్)24). జంగారెడ్డిపల్లి కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి ( ఇండిపెండెంట్)25). సుంకిశాల పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి (దిశిలీ)26). దుప్పల్లి ఎండి జావిద్ ( ఇండిపెండెంట్). 11 గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. 11 11 గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. రెండు గ్రామాలలో ఇండిపెండెంట్ అభ్యర్థులు, గెలుపొందారు. సుంకి శాల లో సిపిఎం అభ్యర్థి గెలుపొందారు. ఓర ఓరిగా జరిగిన పోటీలో కాంగ్రెస్ టీ ఓర ఓరిగా జరిగిన పోటీలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు నువ్వు నేను అన్న రీతిలో ఇరుపాటీలు చెరి సగం 11 స్థానాలు గెలుచుకొన్నాయి. గ్రామాలలో ఇండిపెండెంట్ లు గెలుపొందారు. ఇంకా 11 గ్రామాల ఫలితాలు తెలియాల్సి ఉంది.

## కేయూ మహిళా వాలీబాల్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా వాలీబాల్ జట్టును ఎంపిక చేసినట్లు కేయూ క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడులోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారన్నారు. క్రీడాకారులకు కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్ర అభినందనలు తెలిపారు.

## సేంద్రియ జీవనానికి భరోసా

### - ఆర్ట్స్ కళాశాలలో న్యాచురల్ ఉత్పత్తుల సంత ముగింపు వేడుక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త :



ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన మూడు రోజుల న్యాచురల్ సేంద్రియ ఉత్పత్తుల సంత ఆదివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి సిటీ స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జితేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. సేంద్రియ ఉత్పత్తుల, వివరాలను ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన జీవనానికి సేంద్రియ ఉత్పత్తులు ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ స్టాల్ నిర్వాహకులను అభినందించారు. చిన్నారుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించేందుకు సామాజికవేత్త, మిల్లెట్స్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ పాఠశాలలలో నిర్వహిస్తున్న "చిన్నారులకు చిరుధాన్యాలతో చిరుతిళ్లు" కార్యక్రమ వివరాలను అడిషనల్ కమిషనర్ జితేందర్ రెడ్డి తెలుసుకొని, ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. చిన్న వయసు నుంచే చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్య భద్రత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులు భయ్య సారయ్య ముఖ్యఅతిథిని ఘనంగా అభినందించారు. సంత విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతీఒక్కరికీ సారయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్టాల్ నిర్వాహకులు అడిషనల్ కమిషనర్ జితేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దుగ్గొండి లో సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులు వీరే

దుగ్గొండి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆదివారం గెలుపొందిన 34 గ్రామాల సర్పంచులు వీరే.బొబ్బిరోనిపల్లి సర్పంచ్ గా శంకేశి కమలాకర్, శివాజీ నగర్ సుఖినే నాగరాజు, మందపల్లి మారేడుగొండ మాలతి, పీజీ తండా లావుడియా చంద్రశేఖర్, లక్ష్మీపురం కన్నం అలీమా, గిర్ని బావి పెండ్లి వెంకటేశ్వర్లు, కేశవపురం బాధరగాని రమ, మల్లంపల్లి బూర రాధిక, మైసంపల్లి వేముల ఇంద్రదేవ్, రాజ్యా తండా అజ్మీర రజిత, స్వామి రావు పల్లి, తప్పేట చిరంజీవి, బిక్కాజి పల్లి బందారి రమేష్, చలపర్తి కోటగిరి భాస్కర్, ముద్దునూరు పశుల సునంద, బంధంపల్లి పల్లం శ్రావణ్ కుమార్, రేకంపల్లి కొలుగోరి సుజాత, చాపల బండ అల్లాటి ప్రభు, దుగ్గొండి కామిశెట్టి ప్రశాంత్, అదవి రంగాపురం బుర్రి రాంబాబు, గుడ్డేలుగులపల్లి జంగిలి రాజు, చంద్రయ్యపల్లి ఆరెల్లి లత, మర్రిపల్లి ద్యాగం సుజాత, గోపాలపురం కట్కూరి కోమల, వెంకటాపురం పొగాకు శోభ, దేశాయిపల్లి ఉత్తరేణి భాగ్యలక్ష్మి, పొనకల్ బొమ్మగాని వెంకటేశ్వర్లు, తొగరాయి రాస రమ, మదిరే పరపాటి పద్మ, గుడిమహేశ్వరం కూరతోట స్వప్న, రేపల్లె చెరుపుల భాస్కర్, తిమ్మంపేట మోడెం శ్రీలత, మహమ్మదాపురం గోగుల శ్రీనివాస్ రెడ్డి, నాచినపల్లి పెండ్యాల రాజు లు గెలుపొందారు.

# భూపాలపల్లి రూరల్ మండలంలో 83.24 శాతం పోలింగ్

### ఎన్నికల సరళిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

భూపాలపల్లి,డిసెంబర్14, ప్రభాతవార్త



భూపాలపల్లి రూరల్ మండలంలో ఆదివారం గ్రామ పంచాయతి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పంచాయతి ఎన్నికలు జరుగగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ సంకీర్త్, తహసీల్దార్



శ్రీనివాసులు, మండల ఎన్నికల అధికారి తరుణ్‌ప్రసాద్ పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎన్నికల సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలుండగా 216 వార్డులకు ఎన్నికల జరుగాల్సి ఉండగా, అందులో శ్యాంనగర్ పంచాయతి ఏకగ్రీవం కాగా మిగిలిన 25 గ్రామ పంచాయతీలకు ఆదివారం పోలింగ్ జరిగింది.

**గ్రామ పంచాయతీల వారిగా పోలింగ్......**

ఆముదాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో85.22, ఆజంనగర్‌లో 77.47, దీక్షకుంటలో 85.75, దూదేకులపల్లిలో 79.19, గొల్లబుద్దారంలో 84.61, గొర్లవీడు తండాలో 91.52, గొర్లవీడులో 86.18, గుడాడుపల్లిలో 91.88, గుర్రంపేట్‌లో 74.45, కమలాపూర్‌లో 86.93, కొంపల్లిలో 74.83, కొంపల్లి తండాలో 85.28, కొత్తపల్లిలో 85.65, లంబాడితండా బి లో 87.59, లంబాడితండా పి లో 85.44, మోరంచపల్లిలో 85.86, నాగారంలో 77.90, నందిగామలో 78.67, నేరేడుపల్లిలో 91.16, పంబాపూర్‌లో 90.98, పెద్దాపూర్‌లో 80.76, రాంపూర్‌లో 90.42, సుబ్బక్కపల్లి 85.11, వజినపల్లి 87.91 శాతం పోలింగ్ నమోదు అయిందని అధికారులు ప్రకటించారు.

**గెలుపొందిన సర్పంచ్‌లు.......**

కొంపల్లిలో సదాల శ్రీకాంత్ (బిఆర్ఎస్), గుడాడుపల్లిలో దారూరి మహేందర్ (కాంగ్రేస్), వజినపల్లిలో బానాల రమేష్ (బిఆర్ఎస్), నేరేడుపల్లిలో శ్రీపతి తిరుపతి (కాంగ్రేస్), మోరంచపల్లిలో నరేడ్ల తిరుపతిరెడ్డి (కాంగ్రేస్), గొల్లబుద్దారంలో సుంకరి కిరణ్ (కాంగ్రేస్), దూదేకులపల్లిలో మీసాల రవి (బిఆర్ఎస్), దీక్షకుంటలో పుల్ల అరుణ లక్ష్మారెడ్డి (బిఆర్ఎస్), ఆజంనగర్‌లో సోమిశెట్టి మహేష్ (కాంగ్రేస్), నాగారంలో అంబాల దుర్గమ్మ జగన్ (బిఆర్ఎస్), గుర్రంపేటలో రవిగౌడ్ (కాంగ్రేస్), గొర్లవీడుతండాలో నంగావత్ రాజకుమార్ (బిఆర్ఎస్), ఆముదాలపల్లిలో ఇచ్చంతల విష్ణు (బిఆర్ఎస్), రాంనాయక్‌తండాలో అమృనాయక్(బిఆర్ఎస్), కొంపల్లి తండాలో పాల్ధియా నిర్మల (కాంగ్రేస్), నందిగామలో శాంతమ్మ (బిఆర్ఎస్), కొత్తపల్లిలో తిరుపతి (బిఆర్ఎస్), పెద్దాపురంలో మూల స్రవంతి (కాంగ్రేస్), గొర్లవీడులో మందల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి (బిఆర్ఎస్)లు ఎన్నికయ్యారు.



## ప్రశాంతంగా రెండవ విడత పోలింగ్

### - 88.52శాతం పోలింగ్ నమోదు

### - పోలింగ్ పరిశీలించిన అబ్జర్వర్ రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగిన పోలింగ్‌లో 88.52శాతం నమోదు అయ్యిందన్నారు.ముందుగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం పెంబర్తి, శామీర్‌పేట్, తమ్మడపల్లిలో పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి అక్కడ జరుగుతున్న పోలింగ్ నిర్వహణను నిశితంగా పరిశీలించారు.పోలీస్ బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను, పోలింగ్ అధికారుల పనితీరును అబ్జర్వర్, కలెక్టర్ దగ్గరుండి పరిశీలించి ఆర్వోలకు, మైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.





## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సీపీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ జనగామ జిల్లాలోని శామీర్‌పేట, బచ్చన్నపేట, నర్మెట్ట, మచ్చు పహాడ్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో



ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటుతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీసు కమిషనర్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. సీపీ వెంట డిసిపి కుమార్, రాజమహేంద్రనాయక్, ఏసీపీ చైతన్య, ఏసీపీ నర్సయ్య, రమణబాబుతో పాటు స్థానిక ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.